



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

గురువారం 24 ఏప్రిల్ 2025 పేజీలు 11


## మునిసిపాలిటీ అభివృద్ధికి

# అహర్నిశలు కృషి



### –ఎమ్మెల్యే కాలె యాదయ్య

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 23) : చేవెళ్ల మున్సిపాలిటీ అభివృద్ధికి ఆహర్నిశలు కృషి చేస్తానని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీలో నూతనంగా కొనుగోలు చేసిన చెత్త శుభ్రపరిచే యంత్రం, డోజర్‌ను బుధవారం చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... 12గ్రామాలతో కొత్తగా ఏర్పాటైన చేవెళ్ల మున్సిపాలిటీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. మున్సిపాలిటీకి అధిక నిధులు మంజూరు చేసి ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానని చెప్పారు. ప్రభుత్వ హయంలో మంజూరైన పనులను సకాలంలో పూర్తి చేయాలని, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్, తాగునీటి సమస్యలు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు. చేవెళ్ల మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. వార్డుల్లో నెలకొన్న సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. కొత్తగా ఏర్పాటైన మున్సిపాలిటీకి ప్రభుత్వంతో చర్చించి నిధులు మంజూరు చేయిస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణరెడ్డి, చేవెళ్ల, ముడిమ్యాల సహకార సంఘం చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ గడ్డమీద పెంటయ్యగౌడ్, వైస్ చైర్మెన్ బ్యాగరి రాములు, జిల్లా ఉపాధ్యక్షులు బండారు ఆగిరెడ్డి, సీనియర్ నాయకులు వసంతం, జనార్దన్‌రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాండు, లక్ష్మారెడ్డి, చేవెళ్ల మున్సిపాలిటీ అధ్యక్షులు బి.శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచులు బండారు శైలజాఆగిరెడ్డి, దావల్‌గారి గోపాల్‌రెడ్డి, వెంకటేషంగుప్తా, మోహన్‌రెడ్డి, జహంగీర్, రాంచెంద్రయ్యగౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు దేవర సమతావెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ పైండ్ల మధుసూదన్‌రెడ్డి, డైరెక్టర్ జనార్దన మాజీ ఎంపీటీసీలు రవీందర్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచులు టేకులపల్లి శ్రీనివాస్, గంగి యాదయ్య, మండల మాజీ యూత్ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, నాయకులు మర్పల్లి కృష్ణారెడ్డి, మంగలి యాదగిరి, గుండాల రాములు,నరేందర్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, రవీందర్ తదితరులు ఉన్నారు.

### బడంగ్‌పేట్‌లో ఉగ్రవాదుల

# దిష్టి బొమ్మ దహనం

- దేశాన్ని విడదీసే కుట్రలకు తలవంచే ప్రసక్తి లేదు...
- అమాయకుల ప్రాణాలు బలిగొన్న దాడిని బిజెపి నేతలు తీవ్రంగా ఖండిస్తూ... వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 23):బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ – భారతీయ జనతా పార్టీ కాశ్మీర్‌లోని పహల్గాం ప్రాంతంలో ఉగ్రవాదులు జరిపిన కిరాతక దాడిలో అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోవడం భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తూ..ఈ దారుణ ఘటనకు నిరసన తెలిపారు, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బీజేపీ అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఉగ్రవాదుల దిష్టి బొమ్మను దహనం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ హాజరై, ఉగ్రవాదంపై ఘాటుగా స్పందించి ఆయన మాట్లాడారు..దేశాన్ని విడదీసే కుట్రలకు తలవంచే ప్రసక్తే లేదనీ, ఉగ్రవాదాన్ని జాతీయ ఐక్యతతో సమూలంగా నిర్మూలించాలిని ఆయన దృఢంగా తెలిపారు. మిగతా 2లో



# భూ భారతిలో ప్రతీ సమస్యకు పరిష్కార మార్గం...

### - నూతన చట్టంతో రైతులకు మేలు : జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 23): భూ భారతిలో ప్రతీ సమస్యకు పరిష్కార మార్గం ఉందని, ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నూతన చట్టంతో రైతులకు మేలు జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. బుధవారం కొడంగల్ మండలంలోని పర్సాపూర్ రైతు వేదికలో భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ... రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావానికి తావు ఇవ్వకుండా జవాబుదారీగా భూ భారతి నూతన చట్టాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని తెలిపారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, మ్యూటేషన్, నిషేధిత భూములు, ఆర్ ఓ ఆర్ మార్పులు, చేర్పులు, సాదా బైనామాలు లాంటి సేవలు సులభతరం అవుతయాన్నారు. ప్రభుత్వం ప్రజలకు సరళంగా ఉండే విధంగా గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారమయ్యేలా భూ భారతి రూపొందించడం జరిగిందన్నారు. ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా గ్రామాల్లో ప్రజల దగ్గరికి అధికారులు వెళ్లి భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని తెలిపారు. జిల్లాలో ఉన్న అసైన్ మెంట్, సాదా బైనమాలు, పాసు పుస్తకాలలోని సమస్యలను పరిష్కరించేందుకు కొత్త ఆర్ఓఆర్ చట్టం ఎంతో దోహదపడుతుందని తెలిపారు. గ్రామీణ ప్రజల భూ సమస్యలు పరిష్కరించినట్లయితే ప్రభుత్వ పథకాలైన రైతు బీమా, రైతు భరోసా తదితర ప్రభుత్వ పథకాలను పొందగలుగుతారనే దిశగా రెవెన్యూ యంత్రాంగం పని చేస్తుందన్నారు. రైతులు సమస్యలను తెలుసుకునేందుకు తహసిల్దార్ కార్యాలయల్లో హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేసి అధికారులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. జూన్ 2 నుంచి నూతన చట్టం భూభారతి పోర్టల్ ద్వారా భూ సమస్యల పరిష్కార దిశగా పని చేస్తామని తెలిపారు. భూ సమస్యలను మండల, డివిజన్, జిల్లా స్థాయిలో పరిష్కరించుకునే విధంగా భూభారతిలో మంచి అవకాశం కల్పించడం జరిగిందన్నారు. అనంతరం కొడంగల్ పట్టణంలో నిర్మాణంలో ఉన్న నూతన మున్సిపల్ కార్యాలయం, ఆర్ అండ్ బి విశ్రాంతి భవనం, ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. పనుల్లో నాణ్యతను పాటించాలని ఇంజనీర్ విభాగం అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై ప్రజల నుంచి వినతి పత్రాలను కలెక్టర్ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి, తహసీల్దార్ బీ.విజయ్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్య గౌడ్, ఎంపీడీఓ ఉషశ్రీ , మాజీ ఎంపీపీ ముద్దప్ప దేశ్ ముఖ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎన్.ప్రశాంత్, మాజీ సర్పంచ్ సయ్యద్ అంజాద్, మండల వ్యవసాయ అధికారిణి తులసి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

## – కొల్కులపల్లి మాజీ సర్పంచ్ భట్టు అనురాధకిషన్‌రెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 23): అర్హులు, అపార అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఉండడం వల్ల ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని మహిళా కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు, కొల్కులపల్లి మాజీ సర్పంచ్ భట్టు అనురాధకిషన్‌రెడ్డి అన్నారు. విశాల వసతులు కలిగిన ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ప్రభుత్వం ద్వారా ఉచితంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, పౌష్టిక విలువలతో కూడిన మధ్యాహ్నం భోజనం అందజేయడం జరుగుతుందని చిన్నారుల తల్లిదండ్రులంతా తమ పిల్లలను స్థానికంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని ఆమె కోరారు. మాడ్గుల మండలం కొల్కులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల బృందం ఆధ్వర్యంలో ముందస్తు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అనురాధకిషన్‌రెడ్డి పాల్గొని గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఇంటింటికి తిరుగుతూ చిన్నారుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల్లో లభించే నాణ్యమైన విద్య, ఇతర సదుపాయాల గురించి వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, పాఠశాలల్లో వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. కొల్కులపల్లి గ్రామంలో బడి, గుడి బాగుండాలన్న సంకల్పంతో తమ కుటుంబం తమ సొంత నిధులతో పాటు గ్రామస్థులు, దాతలు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో ప్రభుత్వ పాఠశాలలు, స్థానికంగా వివిధ దేవాలయాల అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తున్నట్లు వివరించారు. తల్లిదండ్రులంతా తమ చిన్నారులను రాబోవు విద్యాసంవత్సర ఆరంభం నుండి ప్రభుత్వ పాఠశాలలకు పంపి వారి బంగారు భవితకు బాటలు వేయాలని మాజీ సర్పంచ్ అనురాధకిషన్‌రెడ్డి కోరారు.







ఈ కార్యక్రమంలో ఎంపిపిఎస్ ప్రధానోపాధ్యాయులు అన్నెపాక రామలింగం, ఆయా పాఠశాలల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు , విద్యార్థుల తల్లిదండ్రులు, యూత్ కాంగ్రెస్ నాయకులు జెనిగెల దుర్గాప్రసాద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### బడంగ్‌పేట్‌లో ఉగ్రవాదుల

# దిష్టి బొమ్మ దహనం

**మొదటిపేజీ తరువాయి...** ఈ సందర్భంగా అమాయకుల ప్రాణాలు బలిగొన్న ఈ దాడిని బీజేపీ నేతలు తీవ్రంగా ఖండిస్తూ, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. భద్రతా బలగాల పోరాటానికి అఖండ మద్దతుగా నిలవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సామ సంజీవరెడ్డి, గుర్రం మల్లారెడ్డి, ఎం. రాజశేఖర్ రెడ్డి, బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్లు గడ్డం లక్ష్మారెడ్డి, దడిగ శంకర్, రామోజీ అమిత శ్రీశైలం చారి, గౌరా రమాదేవి శ్రీనివాస్ బడంగ్పేట్ కార్పొరేషన్ క్లస్టర్ 2 అధ్యక్షులు రామిడి వీర కర్ణ రెడ్డి, మాజీ అధ్యక్షులు చేరుకుపల్లి వెంకటరెడ్డి, తుక్కుగూడ మాజీ అధ్యక్షులు రచ్చ లక్ష్మణ్, చిత్రం శ్రీనివాస్, కళ్లెం లక్ష్మారెడ్డి, రేసు నరసింహారెడ్డి, కె. ప్రకాష్ రెడ్డి, రావుల మల్లేష్, లాలా సందీప్, కుంటి భాస్కర్, జగదీశ్వర్ రాజ్, బంగారు రాజ్ కుమార్, తీగల సురేందర్ రెడ్డి, దేశపాక జగన్, సమ సుధాకర్ రెడ్డి, అంకం గారి శ్రీనివాస్ గౌడ్, మంగపతి నాయక్, భువనచంద్ర,జి మల్లేష్, అగిరిశెట్టి సైదులు, శశిధర్ రెడ్డి, అంతడుపుల మహేందర్, సతీష్ నంద,ఏ శ్రీనివాస్, పవన్ కుమార్, కిరణ్, నవారు రోహిత్ రెడ్డి, తిరుమలేష్, ఉదయ్, బాలు, రాజేందర్ రెడ్డి, కృష్ణ యాదవ్, అనేకమంది బీజేపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొని ఉగ్రవాదానికి వ్యతిరేకంగా తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేసిన బిజెపి నాయకులు.

## అమాయకులపై కాల్పులు జరపడం పిరికిపంద చర్య

### ★నియోజకవర్గం సెక్రటరీ సామ మహేందర్ రెడ్డి



కందుకూరు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 23) జమ్ము కాశ్మీర్ పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి చాలా బాధాకరమని, అమాయకులపై కాల్పులు జరపడం పిరికిపంద చర్య అని మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ కార్యదర్శి సామ మహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం కాశ్మీర్ లోని టూరిస్టులపై ఉగ్రవాదుల దాడులు జరిగిన ఘటనతో బుధవారం ఆయన పత్రిక ప్రకటనలో తెలుపుతూ...ఉగ్ర దాడి కాల్పుల్లో గాయాలైన వారు త్వరగా కోలుకోవాలని మరియు మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని అన్నారు. టూరిస్థులపై కాల్పులు దుర్మార్గమైన చర్య అని, జమ్ముకశ్మీర్ ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించాలన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. దేశం భద్రతకు విఘాతం కల్పించేందుకే ఇలాంటి దుచర్యన్నారు. జమ్ము కాశ్మీర్లో టెర్రరిస్టుల మరణకాండ పురావృతం కాకుండా కేంద్రం ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు


# అలుపెరుగని నేత కేఎల్ఆర్

### జల్‌పల్లిలో ఘనంగా కేఎల్ఆర్ జన్మదిన వేడుకలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 23):ప్రజల కోసం అనునిత్యం పాటుపడుతూ, మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న అలుపెరుగని నేత కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి అని జల్ పల్లి కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ జహంగీర్, మాజీ కౌన్సిలర్ కే లక్ష్మీనారాయణ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి పుట్టినరోజు సందర్భంగా బుధవారం జల్ పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, పేదలకు ఫ్రూట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా షేక్ జహంగీర్ మాట్లాడుతూ. మహేశ్వరం నియోజకవర్గం ప్రజల కోసం అనునిత్యం పాటుపడుతూ, నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న కిచ్చన్న గారి లక్ష్మారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. భగవంతుని ఆశీస్సులు ఆయనపై ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో తయ్యబ్ దయాని, చింతకింది నవీన్ గౌడ్, నవాజ్, బాబు మల్లికార్జున్, రవి, శాంతమ్మ కాంగ్రెస్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడి ఎంపిక



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 23): బీసి ఉద్యోగుల సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా ఆర్. మహేశ్ కుమార్ ముదిరాజ్ ఎంపికయ్యారు. బుదవారం షాద్‌నగర్ పట్టణంలో బీసి ఉద్యోగుల సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎం. చంద్రశేఖర్ గౌడ్, ప్రదాన కార్యద ర్శి డాక్టర్ రమ హాజరయ్యారు. ఈ సందర్బంగా సమావేశంలో బీసి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా షాద్‌నగర్ సబ్ ట్రెజరీ కార్యాలయంలో అసిస్టెంట్ ట్రెజరీ అధికారిగా పనిచేస్తున్న మహేశ్ కుమార్‌ను ఎంపిక చేశారు. అదేవిదంగా కార్యదర్శిగా ఐటిఐ కళాశాలలో అసిస్టెంట్ ట్రెయినింగ్ ఆఫీసర్ గా పనిచేస్తున్న రాఘవేంద్ర గౌడ్, వైస్ ప్రెసిడెంట్‌గా పద్మ, నళిని, మహిళా విభాగం అధ్యక్షులుగా ప్రభుత్వ మహిళా హైస్కూల్ హెచ్ఎం శ్వేత, ముఖ్య సలహాదారుడిగా బాల్‌రాజ్ గౌడ్ లను ఎంపిక చేశారు. ఈ సందర్బంగా రాష్ట్ర అధ్యక్షులు చంద్రశేఖర్ గౌడ్ మాట్లాడుతూ బీసి ఉద్యోగులకు ప్రమోషన్‌లలో రిజర్వేషన్ సాదించడం కోసం కృషిచేస్తామన్నారు. అంతేకాకుండా క్రిమిలేయర్ ఎత్తివేయడం కోసం ఈడబ్ల్యూఎస్‌ను రద్దు చేసేవరకు ప్రభుత్వంపై పోరాడుతామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసి ఉద్యోగులకు జరుగుతున్న అన్యాయంపై ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీసి ఉద్యోగులు కరుణశ్రీ, శ్వేత, రాష్ట్ర కార్యదర్శి మహేంద్ర సాగర్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి : కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ



కొందుర్గు, మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 23 ) : ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ రమేష్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం కొందుర్గు మండల పరిధిలోని పులుసుమామిడి, చెరుకుపల్లి, ఉమ్మెంత్యాల గ్రామాల మహిళలకు తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ ఆడపడుచులకు కళ్యాణలక్ష్మి ఎంతో అవసరమని తెలిపారు. కళ్యాణలక్ష్మి పథకంతో నిరుపేద మహిళలకు భరోసాగా నిలుస్తుందని అన్నారు. మహిళల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలోకృష్ణారెడ్డి, సయ్యద్ సాదిక్, పులుసుమామిడి మాజీ సర్పంచ్ షరీఫాజంగీర్, తదితరులు పాల్గొన్నారు.

# పహల్గాంలో అమాయ కులపై కాల్పుల ఘటనపై తీవ్ర ఆవేదన

### షాద్ నగర్ ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ ఎమ్మెల్యే శంకర్ - కాల్పుల్లో మరణించిన వారికి ప్రగాఢ సంతాపం తెలిపిన ఎమ్మెల్యే



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( ఏప్రిల్ 24): మండల పరిధిలోని చేగిరెడీ ఘనపూర్ లో కోట మైసమ్మ తల్లి శంకుస్థాపన లో బాగంగా పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ లో నీ పహల్గాంలో నీ బైసరన్ మైదన ప్రాంతములో నిన్న మంగళవారం ఉగ్రవాదులు అమాయక ప్రజల పై కాల్పుల ఘటనపై షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన క్షేమించరనిధని, ఇది పెద్ద నేరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అమాయక మన భారత పరియటకులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులను పట్టుకొని ప్రజల ముందు దోషులుగా నిల బెట్టి దారుణంగా ఉరి తియలాలనీ ఎమ్మెల్యే శంకరన్న డిమాండ్ చేశారు. రక్తపతంతో రాజకీయాలను శాసించ లే రని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వం వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే శంకర్

## ఇంటర్మీడియట్ ఫలితాల్లో

# మారేపల్లి కేజీబీవీ సత్తా....

- అద్యాపకులను అభినందించిన ప్రిన్సిఫల్
- ఆనందం వ్యక్తం చేసిన విద్యార్థినీల తల్లితండ్రులు



పెద్దేముల్ మండల కేజీబీవి గురుకుల పాఠశాల విద్యార్థినీలు



ఉత్తీర్ణత సాధించడంతో తల్లి, కుతుల ఆనందం

**పెద్దేముల్, మేజర్ న్యూస్ (ఎప్రిల్ 23 ):** ఇంటర్మీడియట్ ఫలితాల్లో పెద్దేముల్ మండల కస్తూరిభా గాంధీ గురుకుల పాఠశాల మారేపల్లి (కేజీబీవీ) విద్యార్థిణీలు సత్తా చాటారు. గతంలో కంటే ఈ ఏడాది ఉత్తీర్ణ శాతం ఘనంగా పెరిగిందని కళాశాల ప్రిన్సిఫాల్ రాజేశ్వరి బుదవారం తెలియచేశారు. ఫస్ట్ - సెంకండ్ హియర్ మొత్తం 98 మంది విద్యార్థిణీలు పరీక్షలు రాయగ అందుల్లో 92 మంది విద్యార్థీణీలు ఉత్తీర్ణత సాధించారని, ఆరుగురు ఫెలయ్యారని, మొత్తం 93.87 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. ఇంటర్మీడియట్ సెకండ్ హియర్ ( ఎంపీహెచ్ డబ్లు)లో బి. మల్లెశ్వరి 1000 మార్కులకు 978 మార్కులు సాధించారు. అదే



978 మార్కులు సాధించిన మల్లెశ్వరి

విధంగా పావని 1000 మార్కులకు 911 మార్కులు, భార్గవి 1000 మార్కులకు 905 మార్కులు, డి. అకిల 1000 మార్కులకు 914, సి, మల్లెశ్వరి 1000 మార్కులకు 904 మార్కులు సాధించారని, సీఈసీ సెంకడ్ హియర్లో జె. అకిల 1000 మార్కులకు 904 మార్కులు, గాయత్రి 1000 మార్కులకు 790 మార్కులు, సీఈసీ ఫస్ట్ హియర్లో ఆర్ రాధిక 500 మార్కులకు 449 మార్కులు, యన్ పావని 500ల మార్కులకు 429 మార్కులు సాధించినట్లు ప్రిన్సిఫాల్ రాజేశ్వరి తెలియచేశారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం సీఈ సీల్లో 24 మంది విద్యార్థిణీలు పరీక్షలు రాయగ 20 మంది ఉత్తీర్ణత సాధించారని, సీఈసీ సెంకడ్ హియర్లో 14 మంది పరీక్షలు రాయగ 13 మంది ఉత్తీర్ణత సాధించారని, మొదటి సంవత్సరం ఎంపిహెచ్ డబ్లు ల్లో 30 మంది పరీక్షలు రాయగ 29 మంది ఉత్తీర్ణత సాధించార ని,ఎంపీ హెచ్ డబ్లు సెకండ్ హియర్లో 30 మంది పరీక్షలు రాయగ 30 మంది ఉత్తీర్ణత సాధించారని, గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది ఉత్తమ ఫలితాలు సాధిచడం పట్ల ప్రిన్సిఫాల్ రాజేశ్వరి, కళాశాల అద్యాపకులు వారిని అభినందించారు. అంతే గాకుండా ప్రిన్సిఫాల్, అద్యాపకులు విద్యార్థులకు ఫోన్ ద్వారా అభినందించారు.



టకుతురుకు స్వీట్ తినిపిస్తున్న తల్లి తండ్రులు

**ప్రిన్సిఫాల్ అభినందనలు : రాజేశ్వరి , మారేపల్లి కేజీబీవీ కళాశాల ప్రిన్సిపాల్....**

అత్యధిక మార్కులతో సత్తా చాటిన, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కేజీబీవీ మారే పల్లి కళాశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి, అద్యాపకులు అభినందించారు. వచ్చే ఏడాది 100కు 100శాతం విద్యార్థిణీ లు ఉత్తణ శాతం వచ్చేల కృషి చేస్తామన్నారు. కళాశాలకు సహకరించిన విద్యార్థిణీల తల్లి తండ్రులకు కృతజ్ఞతలు తెలియచేశారు.



ప్రిన్సిఫాల్ రాజేశ్వరి

## ప్రభుత్వ కళాశాల లో చదివి స్టేట్ ఫస్ట్ ర్యాంక్ రావడం గర్వకారణం .....

**బంటారం ,మేజర్ న్యూస్**




ఏప్రిల్ 23):బంటారం మండల పరిధిలోని రొంపల్లి గ్రామానికి చెందిన ఈ. శృతిలయ చిన్నప్పటి నుంచి ప్రభుత్వ పాఠశాలలో చదివి ప్రస్తుతం చేవెళ్ల తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్ పీఎం కళాశాలలో చదివి ఎంపీసీ గ్రూపులో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ 470/468 మార్కులు సాధించి స్టేట్లో ఫస్ట్ ర్యాంక్ రావడం రాష్ట్రంలో మా మండల గ్రామ పేరు గుర్తించేలా రావడం చాలా గర్వకారణం అని తల్లిదండ్రులు గ్రామస్తులు సంతోషకరమని ఇక మునుముందు మంచి స్థాయిలో చదివి ఉన్నత స్థాయి ఉద్యోగం సంపాదించాలని గ్రామస్తులు తల్లిదండ్రులు బంధువులు కోరారు.

## అడవి పందుల బెడద ఉంటే సమాచారం ఇవ్వండి...

### మండల ప్రత్యేకాధికారి సత్యనారాయణ



**పెద్దేముల్, మేజర్ న్యూస్ (ఎప్రిల్ 23 ):** పంట పొలాలకు అడవి పందుల బెడద ఉంటే రైతులు వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని మండల ప్రత్యేకాధికారి సత్యనారాయణ అన్నారు. బుధవారం పెద్దేముల్ మండల పరిషత్ కార్యాలయంలో పంటలను అడవి పందుల బెడద నుండి కాపాడాలని ప్రభుత్వ ఆదేశాను సారం పంచాయతి కార్యదర్శులకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రైతులు పండిస్తున్న పంటలపై అడవి పందుల బెడద నుండి కాపాడటానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఒక వేళ గ్రామాలల్లో పంటలను అడవి పందులు వచ్చి నాషనం చేస్తే రైతులు నేరుగ ఏలాంటి చర్యలు తీసుకోకుండా పంచాయతి కార్యదర్శుల ద్వార సమాచారం అందచేస్తే అటవి శాఖ అధికారులు ద్వార నిర్మూలించేందుకు చర్యలు తీసుకుంటామని మండల అధికారులు తెలియచేశారు. రైతులు అడవి పందులపై ఏలాంటి దాడులు చేయరాద న్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్జీ ఎంపీడీఓ రతన్ సింగ్, అటవి శాఖ అధికారులు మమత, వ్యవసాయ శాఖ అధికారి పవన్తో పాటు పంచాయతీ అధికారులు తదితరులు పాల్గోన్నారు.

## పహల్గాం ఉగ్ర దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం...

### జమ్మూ కాశ్మీర్లో జరిగిన ఉగ్రదాడిని నిరసిస్తూ కోటపల్లిలో కొవ్వొత్తుల ర్యాలీ

**కోటపల్లి ,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 23):**

పహల్గాం ఉగ్ర దాడిని తీవ్రంగా ఖండిస్తూ... కోటపల్లి మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో బుధవారం సాయంత్రం కొవ్వొత్తుల ర్యాలీని ప్రదర్శించారు. జమ్మూ కాశ్మీర్ లోని అనంత్ నాగ్ జిల్లా పహల్గాం బై సా రన్ వ్యాలీ ప్రా%శీ%తంలో జరిగిన ఉగ్రవాద దాడి ని కోట్ పల్లి ఐక్య వేదిక ఆధ్వర్యంలో తీవ్రంగా ఖండిస్తూ కోట్ పల్లి మండల కేంద్రంలో కోవ్వత్తుల ర్యాలీని తీశారు. ఇదిలాఉండగా మినీ స్విట్జర్లాండ్గా పేరుపొందిన పహల్గాంలోని బైసారన్ ప్రాంతంలో మంగళవారం మధ్యాహ్నం ఉగ్రదాడి జరిగిన సంగతి తెలిసిందే. ఈ దాడిలో 28 మంది టూరిస్టులు మృతి చెందగా.. మరో 20 మందికి పైగా గాయాలపాలయ్యారు. మృతుల్లో ఇద్దరు విదేశీయులు కూడా ఉన్నారు. వాళ్లలో ఒకరు నేపాలీ కాగా మరొకరు యూఏఈ. మిగతావారు భారత్లోని మహారాష్ట్ర, గుజరాత్, యూపీ, హర్యానా, బీహార్, కర్ణాటక రాష్ట్రాలకు చెందినవారు ఉన్నారు.




ఉగ్రదాడిని నిరసిస్తూ కోటిపల్లిలో కొవ్వొత్తుల ర్యాలీ..

## బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడి కుమారుని వివాహానికి హాజరైన మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి.......



పెళ్లికి హాజరైన ఎమ్మెల్యే మల్లారెడ్డి తదితరులు

**శామీర్ పేట, మేజర్ న్యూస్ (ఏప్రిల్, 23)జీ**

మూడు చింతల పల్లి మండలం లక్ష్మాపూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గౌటే గోపాల్ ప్రథమ కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి.

## కాశ్మీర్లో హిందువుల పట్ల లక్ష్యంగా చేసిన ఉగ్రవాద హత్యాకాండ పట్ల కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ....

**మోమిన్ పెట్ , మేజర్ న్యూస్ (ఏప్రిల్ 23 ):**




మోమిన్ పేట్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు ఆశి రెడ్డి ఆధ్వర్యంలో కాశ్మీర్లో జరిగిన సంఘటన అమాయకమైన టూరి స్టులైనటువంటి భారతీ యులను అందులో హిందువులను మతపరంగా గుర్తించి తుపాకులతో కాల్చి చంపిన జిహాధీ ఉగ్రవాద హత్యకాండ ను తీవ్రంగా ఖండిస్తూ మండల కేంద్రంలో కొవ్వొత్తులతో నిరస న ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు.ఈ ఉగ్రవాద దాడిలో మరణించిన వారి కుటుంబాలకు భగవంతుడు అండగా ఉండాలని ప్రార్థిస్తున్నాము అన్నారు.ఇంతటి క్రూరమైన చర్యకు పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని కోరుతున్నాము.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.



# శంకర్‌పల్లి ట్రాఫిక్ సమస్య కథనానికి స్పందన..

- ఆర్టీసీ దుకాణ సముదాయం ముందు గల అక్రమ ఫుట్ పాత్ డబ్బాలు తొలగింపు - తిరిగి మళ్లీ ట్రాఫిక్ సమస్య చేస్తే కఠిన చర్యలు - మున్సిపల్ కమిషనర్ యోగేష్





శంకర్పల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 23)..... ఈనెల 20వ తేదీన సూర్య దినపత్రికలో ప్రచురించిన ట్రాఫిక్ సమస్య కథనానికి శంకర్పల్లి మున్సిపల్ అధికారులు స్పందించారు. బుధవారం రోజున ఉదయం నుండి శంకర్పల్లి ఆర్టీసీ దుకాణ సముదాయాల ముందు గల అక్రమ ఫుట్ పాత్ డబ్బాలను ట్రాఫిక్ పోలీసులు మరియు ఆర్టీసీ సిబ్బందితో కలిసి పూర్తిగా తొలగించారు. గత కొన్ని సంవత్సరాలుగా ప్రధాన చౌరస్తాలో రోడ్డుపై ఇరువైపులా ప్రధాన రోడ్డుకు ఆనుకొని ఫుట్ పాత్ ను అక్రమంగా ఫ్రూట్ జ్యూస్ డబ్బాలు, టీ స్టాళు ఏర్పాటుచేసి వాహనదారులకు ఎంతో ఇబ్బంది కలిగించారు. ఇలా అక్రమంగా ఫుట్ పాత్ ల పై వ్యాపారస్తులు అక్రమంగా రోడ్డును కబ్జా చేస్తే వాహనదారులు ఎంతో ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విషయంపై ట్రాఫిక్ పోలీసులు ఎన్నోసార్లు వ్యాపారస్తులకు చెప్పగా, వారు వారికి ఏం పట్టనట్లు వ్యవహరించారు. శంకర్పల్లిలో రోజురోజుకు ట్రాఫిక్ సమస్య పెరుగుతుండడంతో అధికారులు ఇలా చర్యలు తీసుకుంటేనే ట్రాఫిక్ సమస్య తీరుతుందని శంకర్పల్లి ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఫుట్ పాత్ ల పై అధికారులు అక్రమ డబ్బాలను తొలగించడం ఎంతో అభినందనీయమని ప్రజలు ప్రశంసలు గురిపిస్తున్నారు.

తిరిగి మళ్లీ ఫుట్ పాత్ లను అక్రమంగా ఆక్రమిస్తే కఠిన చర్యలు

మున్సిపల్ కమిషనర్ యోగేష్

ఆర్టీసీ దుకాణ సముదాయాల ముందు ఇష్టానుసారం రోడ్డుకు ఇరువైపులా ఫుట్ పాత్ లను ఆక్రమించి డబ్బాలు నిర్మిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. రోజురోజుకు శంకరపల్లి పట్టణంలో ట్రాఫిక్ సమస్య పెరుగుతున్న తమకు ప్రజలు, వ్యాపారస్తులు సహకరిస్తేనే సమస్యలు సఫలం అవుతాయని అన్నారు. ఆర్టీసీ దుకాణ సముదాయాల ముందు వ్యాపారస్తులు ఆర్టీసీ వారు కేటాయించిన షట్టర్లలోనే వ్యాపారాలు చేసుకోవాలని, షట్టర్ల ముందు ట్రాఫిక్ సమస్య ఏర్పరిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. తిరిగి మళ్లీ స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని ఆయన అన్నారు.

# బోనస్‌తో రైతులకు ప్రోత్సాహం

- ★ లోయపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం
- ★ రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి
- ★ ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మెన్ గురునాథ్ రెడ్డి
- ★ పిఏసిఎస్ చైర్మెన్ వెదిరే హన్మంత్ రెడ్డి




మంచాల, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 23) : రైతులు పండించిన పంటకు ప్రభుత్వం బోనస్ ఇచ్చి ప్రోత్సహిస్తోందని ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మెన్ గురునాథ్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని లోయపల్లి గ్రామంలో డిసిఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పిఏసిఎస్ చైర్మెన్ వెదిరే హన్మంత్ రెడ్డి, డిసిఎంఎస్ మేనేజర్ రామకృష్ణ రాజుతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గురునాథ్ రెడ్డి మాట్లాడుతూ.. రైతులు పండించిన వరి ధాన్యానికి మద్దతు ధరతో పాటు బోనస్ చెల్లించుటకు ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. సన్న రకం వరికి క్వింటాలుకు రూ. 500 బోనస్ చెల్లింస్తుందన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, మండల అద్యక్షుడు రాంరెడ్డి, మాజీ ఎంపిటిసి ఎద్మ నరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లు ఎల్లేష్, పాండు, మాజీ ఎంపీపీ జయమ్మ మల్లేష్, నాయకులు చీమల జంగయ్య యాదవ్, బైరిక రమాకాంత్ రెడ్డి, మార సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి దాతల సహకారం మరువలేనిది :మాజీ సర్పంచ్ గౌర ప్రభాకర్



కందుకూరు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 23): పాఠశాల అభివృద్ధికి దాతల సహకారం మరువలేనిదని మాజీ సర్పంచ్ గౌర ప్రభాకర్, ప్రధానోపాధ్యాయులు ధర్మానాయక్ లు అన్నారు. బుధవారం మండలంలోని గుమ్మడవల్లి మండల ప్రాథమికోన్నత పాఠశాలలో పాఠశాలలో ఉపాధ్యాయులు తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. 2024 25 విద్యా సంవత్సరానికి గాను ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డ్స్ అందించారు. ప్రధానోపాధ్యాయులు ఎం. ధర్మనాయక్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిలుగా పాఠశాల ఆర్థిక సహకారాన్ని అందించిన దాతలు బండారు అలివేలు, అల్లుడు కూతురు గాయత్రి, మల్లికార్జున్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శోభ, మాజీ సర్పంచ్ గౌర ప్రభాకర్, కానిస్టేబుల్ శేఖర్ , పేరెంట్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... 2024- 2025 సంవత్సరములో విద్యార్థులు చాలా క్రమశిక్షణతో కూడిన చదువు,ఆటలు పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని చెప్పడంలో ఏ మాత్రం అతియో శక్తి లేదని అన్నారు. గుమ్మడవెల్లి ప్రభుత్వపాఠశాల మీద ప్రత్యేక అభిమానంతో బడుగు బలహీన వర్గాల పిల్లలు భవిష్యత్తులో మంచి స్థాయిలో ఎదగాలని దృఢ సంకల్పంతో గుమ్మడవెల్లి పాఠశాల పూర్వ విద్యార్థినీ అయిన బండారు అలివేలు పాఠశాల విద్యార్థులకు మరింత నాణ్యమైన చదువు కావాలని గ్రామానికి చెందిన పల్స అశ్విని విద్యా బోధనకు వాలంటరీగా నియమించి సొంత ఖర్చుతో పది నెలలు పాటు పారితోషకం అందించడం జరిగిందన్నారు. పాఠశాలలో ఒకటి నుండి ఏడవ తరగతి పిల్లలకు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు.గత విద్యా సంవత్సరంలో ప్రథమ ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందించారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉత్తమ ప్రతిభ కనబరిస్తే మరింత సహకారం అందిస్తానని దాత అలివేలు ఈ సందర్భంగా వెల్లడించారు. గత విద్యా సంవత్సరంలో విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రస్సులు, ప్రొజెక్టర్ ,ప్యూరిఫై వాటర్ ఫిల్టర్, లాప్టాప్, పాఠశాలకు డ్రమ్స్, షూస్ లు, సాక్స్, నోట్ బుక్స్, సీసీ కెమెరాలు పెద్ద సహకారం అందించారని పాఠశాల తరఫున దాతలు బండారు అలివేలు, గాయత్రి, పది నెలలు పాటు విద్యార్థులకు విద్యను బోధించిన పల్స అశ్విని లకు ప్రధానోపాధ్యాయులు ధర్మనాయక్, ఉపాధ్యాయులు శ్రీకాంత్, విజయదుర్గ, రాధిక, భరత్ కుమార్ లు కలిసి శాలువా పూలమాలలతో సత్కరించి శాలువాలతో సన్మానించారు.బండారు అలివేలు లుకు పాఠశాల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు అందజేత




మణికొండ మేజర్ న్యూస్ (ఏప్రిల్ 23)ః మణికొండ మున్సిపల్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ విద్యా సంవత్సరం నేటితో పూర్తి కావడంతో విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులను అందజేశారు. ప్రధానోపాధ్యాయులు నిరంజన్ ఆద్వర్యంలో ఏర్పాటుచేయగా ముఖ్య అతిథిగా మాజీ కౌన్సిలర్ రామక్రిష్ణారెడ్డి పాల్గొని విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు అభినందించారు. సెలవు దినాలలో తల్లిదండ్రులు పిల్లలపై జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నార్సింగ్ మార్కెట్ కమిటి చైర్మన్ ఏర్పుల కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిద ండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పహల్గామ్ ఘటనకు నివాళులు...



మణికొండ మేజర్ న్యూస్ (ఏప్రిల్ 23)ః పహల్గామ్‌లో అమాయక పర్యాటకులపై జగిరిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని మణికొండ మున్సిపల్ మాజీ చైర్మన్ కె. నరేందర్ అన్నారు. ఈ సందర్భంగా పర్యాటకుల ప్రాణాలకు సంఘీభావం ప్రద ర్శించడానికి మున్సిపల్‌లోని కాంగ్రెస్ నాయకులు, స్థానికులతో నెక్నాంపూర్ చౌరస్తా నుండి అల్కాపూర్ టౌన్‌షిప్ రోడ్‌నెంబర్ 13 వరకు ర్యాలి నిర్వహించి అమరులైన వారికి మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి క్రూరత్వాన్ని ఎదుర్కొంటూ రాజకీయాలకు అతీతంగా, మతానికి అతీతంగా ఐక్యంగా నిలబడుదామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఫ్లోర్ లీడర్ రామక్రిష్ణారెడ్డి తో పాటు స్థానికులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న సబితా ఇంద్రారెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 23):జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో మాజీ కౌన్సిలర్ పల్లపు శంకర్ సోదరుడు పల్లపు కృష్ణ నిర్మించిన నూతన గృహప్రవేశ కార్యక్రమంలో బుధవారం మాజీమంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేను పల్లపు శంకర్ కుటుంబ సభ్యులు శాలువాతో సత్కరించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఎస్.కె అఫ్జల్,బిఆర్ఎస్ యూత్ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ యంజాల అర్జున్, నాగభూషణం, నవపేట్ ఆంజనేయులు, గుండు నర్సింగ్, సైద్ పటేల్, మారుతి తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన గురుకులంలో డిగ్రీ అడ్మీషన్లు

ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 23): షాద్‌నగర్ గిరిజన గురుకుల డిగ్రీ కళాశాలలో డిగ్రీ ప్రతమ సంవత్సరానికి గాను అడ్మీషన్‌లు ప్రారంభమయ్యాయని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నీతా పోలె తెలిపారు. బుదవారం విడుదల చేసిన ప్రకటనలో గిరిజన గురుకుల డిగ్రీ కళాశాలలో ఎంపిసి, ఎంజెడ్సి, బీజెడ్‌సి, ఎంపిసిఎస్, బీఏ, బీకాం కోర్సులలో ప్రథమ సంవత్సరంలో అడ్మీషన్లు పొందవచ్చున్నారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం పూర్తి చేసుకున్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాల కోసం 9703441345, 8464006525,7702156402 నెంబర్‌లను సంప్రదించాలని తెలిపారు.

# దళితులను దూషించిన వారిపై

# చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి

## దళిత, ప్రజా సంఘాల నాయకుల డిమాండ్

**కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 23):**

కొడంగల్ నియోజకవర్గంలోని దుద్యాల మండలం కుదురుమల్ల గ్రామంలో దళితులను దూషించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని వివిధ ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం కొడంగల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం. వెంకటయ్య, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బుస్స చంద్రయ్య, అంబేద్కర్ సంఘాల తాలూకా అధ్యక్షుడు యు.రమేశ్ బాబు, కొత్తూరు చంద్రయ్య మాట్లాడుతూ...కుదురుమల్ల గ్రామంలో ఈ నెల 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా దళితులు గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తున్న క్రమంలో అగ్రకులస్తులు అడ్డుకోవడంతో పాటు అంబేద్కర్ చిత్రపటాన్ని చింపి అవమానించారని ఆరోపించారు. ఈ విషయంపై ఈ నెల 15న దుద్యాల పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయగా పట్టించుకోక పోవడంతో ప్రజా సంఘాల నాయకులు వెళ్లగా ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. అప్పటి నుంచి దళితులను గ్రామ బహిష్కరణ చేయడం, ఆటోల్లో ఎక్కించుకోక పోవడం, ఫిల్టర్ వాటర్, కిరాణా దుకాణాల్లో సరుకులు ఇవ్వకపోవడం లాంటి కుల వివక్ష పాటించడం చట్టరీత్యా నేరం అన్నారు. ఎవరైనా అగ్రకులాలు దళితులకు సహకరించినా రూ.10వేల జరిమానా విధిస్తామని తీర్మానించడం దుర్మార్గమన్నారు. గత వారం రోజులుగా కుదురుమల్ల గ్రామంలో దళితులపై దౌర్జన్యం జరుగుతుంటే ఇప్పటికీ జిల్లా కలెక్టర్, ఎస్పీ గ్రామాన్ని సందర్శించ లేదని ఆరోపించారు. ఇప్పటికైనా దళితులను దూషించిన వారిని అరెస్టు చేయాలని, లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా దళిత, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు చిన్నికృష్ణ, కొండా అశోక్, మల్లన్న, చెవిటి శ్రీనివాస్, లక్ష్మణ్,శ్రీనివాస్, సంజీవ్, జోగు గణేష్, రాములు, సాయిలు, వెంకటేష్, నర్సిములు, ఆంజనేయులు, బందెప్ప, లాలప్ప తదితరులు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న ప్రజా సంఘాల నాయకులు

## విలేఖరిని బెదిరించిన కాంగ్రెస్ పార్టీ నేతపై ఫిర్యాదు

**మేడిపల్లి మేజర్ న్యూస్ ఏప్రిల్ 23**

విధి నిర్వహణలో ఉన్న పత్రిక విలేఖరిని ఫోన్ లో బెదిరింపులకు పాల్పడిన కాంగ్రెస్ నేత పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ మేడిపల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు మేడిపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మేడిపల్లి మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ క్లబ్ అధ్వర్యంలో బాధిత జర్నలిస్టుతో కలిసి మేడిపల్లి సీఐ అర్.గోవింద్ రెడ్డికి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బాధిత జర్నలిస్టు రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేస్తున్న అంశంపై తాను ఫోటోలు తీస్తుండాగ భూ కబ్జా దారుడైన బోడుప్పల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ నేత ఫోన్ లో ఇష్టానుసారంగా దుర్భాషలాడాడని వాపోయాడు. అతను ఫోన్ లో మాట్లాడిన బూతుల ఆడియో రికార్డు లను పోలీసులకు అందించారు. ఈ సందర్భంగా మేడిపల్లి మండల ప్రింట్ మీడియా అధ్యక్ష,కార్యదర్శులు మాట్లాడుతూ జర్నలిస్టులను బూతులు తిట్టిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సహచర జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ఆదాని సిమెంట్ కర్మాగారం ఆధ్వర్యంలో చిట్టి ఘనపూర్ ప్రభుత్వ పాఠశాలకు డ్యూయల్ డెస్క్ బెంచీల అందజేత....



**తాండూర్ రూరల్ ,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 23):**

తాండూరు మండల పరిధిలోని బెల్కటూర్ గ్రామ పరిధిలో వెలసిన ఆదానీ సిమెంట్ కర్మాగారం ఆధ్వర్యంలో బుధవారం చిట్టి ఘనపూర్ గ్రామ ప్రాథమిక పాఠశాల విద్యార్థుల డ్యూయల్ డెస్క్ బెంచ్ లను అందజేసినట్లు ప్రధానోపాధ్యాయులు నర్సిరెడ్డి తెలిపారు. బెంచీలు అందజేసిన ఆదాని కర్మాగారంకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ పెద్దలు విజయ్ పటేల్ కృషితో ఆదాని సిమెంట్ కర్మాగారం యజమాన్యంతో మాట్లాడి గ్రామ అభివృద్ధికి పాఠశాల అభివృద్ధికి ఆదాని అధికారులకు కోరారు.ఆదాని గ్రూపు సంస్థ అధికారులు మాట్లాడుతూ.... చిట్టీ ఘనపూర్ తో పాటు దత్త తీసుకున్న అన్ని గ్రామ మాలకు అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తాం అన్నారు.ఈ కార్యక్రమంలో ఆదాని కంపెనీ ప్రతినిధులు వెంకటరెడ్డి, సంతోష్, నాగార్జున, ఉపాధ్యాయులు ప్రమోద్ కుమార్, శశివర్ణ, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సంగం వకుళవతి దశదినకర్మలోలి పాల్గొన్న ఎమ్మెల్యే బుయ్యానిమనోహర్ రెడ్డి...

### తెలంగాణ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి

**తాండూర్ రూరల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 23):-**



సంగం కలాం గ్రామానికి చెందిన మాజీ పిఎసిఎస్సి చైర్మన్ నారాయణ గౌడ్ సతీమణి కీర్తిశేషులు సంగం కుళవతి దశదినకర్మ బుధవారం తాండూరు పట్టణంలోని నివాసంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే బుయాని మనోహర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ప్రగడ సానుభూతి తెలిపారు. అనంతరం నారాయణ గౌడ్ కుటుంబ సభ్యులకు ఓదార్చారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సమన్వయకర్త కర్ణం పురుషోత్తమారావు,డిసిసిబి వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్ మాజీ కౌన్సిలర్ పరిమళ రవీందర్, తాండూరు మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు, సంగం గ్రామ మాజీ సర్పంచ్ మేఘనాథ్ గౌడ్, భగవాన్, బోయరాజు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ హర్షణీయం....

### చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శేఖర్



సన్న బియ్యం పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు.

**చౌడాపూర్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 23):**

చౌడాపూర్ మండల పరిధిలోని చాకల్ పల్లి గ్రామంలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ రామ్మోహన్ రెడ్డి ఆదేశానుసారం చాకల్ పల్లి గ్రామ మాజీ సర్పంచ్ రాములమ్మ శేఖర్,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ...పేద కుటుంబాల కడుపు నింపేందుకే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుందని అంతేకాకుండా ప్రతి కుటుంబానికి కూడా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో కూడా ప్రారంభిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు నారాయణ,శంకర్,వెంకటయ్య,చంద్రశేఖర్,చెన్నయ్య,విజయ్,బొక్క నర్సింలు,చెన్నయ్య,బాలరాజ్,లక్ష్మయ్య,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఉగ్రవాదులను బీజేపీ ఏరిపారేస్తుంది ...ఖబర్దార్ పాకిస్తాన్ ఉగ్రవాదుల్లారా......

### బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు చాకలి బందయ్య



**చౌడాపూర్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 23):**

జమ్ము కాశ్మీర్ లోని అనంతనాగ్ జిల్లా పహల్గాంలో ఉగ్రవాదులు పంజా విసిరి పర్యాటకుల పై జరిగిన కాల్పుల ఘటనలో 20 మందికి పైగా దుర్మరణం పాల య్యారని,ఎంతోమంది అమాయక పర్యాటకులు గాయపడ్డారని అంటూ ఖబర్దార్ ఉగ్రవాదుల్లారా బిజెపి ప్రభుత్వం మతోన్మాద ఉగ్రవాద కుక్కలను ఏరిపారేస్తుందని అంటూ బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు చాకలి బందయ్య హెచ్చరించారు. బుధవారం విడుదల చేసిన ప్రకటనలో చాకలి బందయ్య పేర్కొంటూ ఉగ్రవాదుల దుశ్చర్య తో ఒక్కసారిగా భయాందోళనలు నిలుపుకున్నయని పేర్కొన్నారు పాహాల్గంలోని పైసరన్ వ్యాలీ ఎగువ ప్రాంతంలోని ఒక పర్యాటక రిసార్ట్ వద్ద ఈ దాడి జరిగిందని ఈ ప్రాంతానికి కేవలం కాలినడక లేదా ఉరల ద్వారా మాత్రమే చేరుకునే వీలుంటుంది అన్నారు ఇలాంటి ప్రాంతంలో పర్యాటకులను లక్ష్యంగా చేసుకొని ఉగ్రవాదులు కాల్పులకు తెగబడ్డారు సైనిక తరహా దుస్తుల్లో వచ్చిన దుండగులు ఈ దాడికి తెగించారని పర్యాటకులను లక్ష్యంగా చేసుకొని పక్కా ప్రణాళికతోనే ఈ దాడికి పాల్పడ్డారని అంటూ పాకిస్తాన్ ఉగ్రవాద కుక్కలను బిజెపి ప్రభుత్వం విడిచి విడిచి పెట్టకుండా వారికి తగిన గుణపాఠం చెప్తుందని మరణించిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ చాకలి బందయ్య ఆవేదన వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ మద్దతు ధర కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 23):**



ప్రభుత్వ మద్దతు ధర వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కొడంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్య గౌడ్, తహసీల్దార్ బీ.విజయ్ కుమార్, మాజీ ఎంపీపీ ముద్దప్ప దేశ్ ముఖ్, పిఎసిఎస్ చైర్మన్ కటకం శివకుమార్ గుప్తా అన్నారు. బుధవారం కొడంగల్ మండలంలోని పర్సాపూర్, హస్నాబాద్ గ్రామాల్లో పిఎసిఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. రైతులు ధాన్యం విక్రయాల్లో దళారులు నమ్మి మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఎన్. ప్రశాంత్, మాజీ సర్పంచ్ లు బీ.పకీరప్ప, సయ్యద్ అంజయ్య, కాంగ్రెస్ నాయకులు మల్లేష్, బీములు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
గురువారం
24 ఏప్రిల్ 2025

# చెగిరెడ్డి ఘనపూర్ కోట మైసమ్మ అనుగ్రహం నియోజకవర్గ ప్రజలందరి పైఉండలాలి

**- షాద్ నగర్ ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్, ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ - చేగిరెడ్డీ ఘనపూర్ లో కోట మైసమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శంకరన్న**



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( ఏప్రిల్: 24): మండల పరిధిలోని చేగిరెడ్డిగానపుర్ లొ బుదవారం నాడు స్థానిక ఎమ్మెల్యే శంకర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ ఈ గ్రామములో ని కోటమైసమ్మ నియోజక వర్గ ప్రజందరిపై అనుగ్రహం ఉండాలని ఆయన అన్నారు. మొదటగా కోట మైసమ్మ విగ్రహ ప్రతిష్ట చేసి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి అనుగ్రహం ప్రజలందరి పై ఉండాలని అందరూ సుకాశంతులతో, ఆయురారోగ్యాలతో, పచ్చని పంటలతో ఉండాలని ఆయన తెలిపారు.%అ% ఈ కార్యక్రమములో చౌదరి గూడ మండల కాగ్రెస్ అధ్యక్షుడు చలి వెంద్రాం పల్లి రాజు, కొందుర్ మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి. షాద్ నగర్ మార్కెట్ వైస్ చైర్మన్ బబార్కన్. ముభారక్ అలీ, గుంద్రతి బాల్ రాజు గౌడ్, రఘు నాయక్. మార్కెట్ డైరెక్టర్ వెంకట నర్సింహారెడ్డి, బోయారాంచెంద్రయ్యా, పిర్జాపూర్ గడ్డ నర్సింలు, మండల యుతు అధ్యక్షుడు భాస్కర్, మాజీ సర్పంచ్ బాల్ రాజు, గొబ్రనాయక్, మాజీ వైస్ చైర్మన్ బొడం పటి చెంద్రబాబు గౌడ్, గ్రామ మాజీ సర్పంచ్ శివ, మోహన్ రెడ్డి, జగన్ మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ సాయులు, వీరన్న పెట్ సలీమ్, తదితరులు

## ఉగ్రవాదుల దాడిని ఖండించిన బీజేపీ నాయకులు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 23) ః జమ్ము కశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడిని బీజేపీ నాయకులు ఖండించారు. బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. దాడిలో మరణించిన వారికి నివాళులర్పించి మౌనం పాటించారు. పాకిస్తాన్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం మాట్లాడుతూ.... దేశంలో హింసను ప్రేరేపించేందుకు ఉగ్రవాదులు కుట్రలు పన్నుతున్నారని మండిపడ్డారు. పర్యటకులపై ఉగ్రవాదుల దాడి దుర్మార్గపు దాడి అని, సమస్త సమాజం దాడిని ఖండించాలన్నారు. ఇలాంటి విద్రోహచర్యలను అరికట్టాలని డిమాండ్ చేశారు. దాడికి పాల్పడిన ఉగ్రవాదులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వెంకట్‌రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు పాండురంగారెడ్డి, యువనాయకులు డా.మల్గారి వైభవ్‌రెడ్డి, నాయకులు వెంకట్‌రాంరెడ్డి, ఇంద్రాసేనారెడ్డి, శంకర్, నాగరాజు, మచ్చేందర్, ప్రవీణ్, జయసింహారెడ్డి, చాకలి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనం



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 23)జమ్ము కాశ్మీర్ లోని పహల్గామ్ లో పర్యాటకుల పై ఉగ్రవాదులు జరిపిన దాడిని ఖండిస్తూ బుధవారం ఆమనగల్లు లో బిజెపి ఆధ్వర్యంలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం మున్సిపాలిటీ అధ్యక్షుడు విక్రం రెడ్డి మాట్లాడుతూ బైనరస్ లోయ సందర్శనకు వచ్చిన పర్యాటకులలో హిందువులనే లక్ష్యంగా చేసుకొని దాడులు నిర్వహించి 30 మంది పర్యాటకులను కాల్చి చంపడం దుర్మార్గం, దిగ్ర్భాంతి కరమన్నారు. ఉగ్రవాదులను కేంద్రం తూర్పార పట్టే సమయం ఆసన్నమైనదని ప్రజలంతా ఐక్యంగా కేంద్రానికి అండగా నిలవాలని కోరారు. రాష్ట్రంలో పర్యాటక, రద్దీ ప్రాంతాలలో ప్రభుత్వం నిఘా ను పెంచి బందోబస్తు ఏర్పాటు చేసి పర్యాటకులకు రక్షణ కల్పించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు దుర్గయ్య, నరసింహ, లక్ష్మణ్, కృష్ణ యాదవ్, శ్రీకాంత్ సింగ్, కృష్ణ నాయక్, చెన్నకేశవులు, రవి రాథోడ్, కేకే శ్రీను, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కాశ్మీర్‌లో ఉగ్రవాదుల దాడి పిరికిపంద చర్య

**కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు రాచమల్ల సురేష్**



శంషాబాద్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 23) : నిన్న కాశ్మీర్ లో జరిగిన ఉగ్రవాదుల దాడిని పిరికిపంద చర్యగా ఇలాంటి చర్యలతో ఎవరూ ఏమి సాధించలేరని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు రాచమల్ల సురేష్ తీవ్రంగా ఖండించారు. భారతదేశంలో గత 20 సంవత్సరాలుగా ఎక్కడ ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోలేదు దేశంలో శాంతి భద్రతలకు విఘాతం కల్పించాలని ముష్కరుల పైశాచిక కుట్ర ఇలాంటి వాటిని భారత్ నుంచి తగిన సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ దాడిలో మరణించిన 27మండి పౌరులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో దేశ ప్రజలంతా ఐక్యంగా ఖండించాలని ఆయన అన్నారు. ఈ ఘటనకు పరోక్షంగా మద్దతు పలుతున్న జ్ఞాత శక్తులకు భారత్ నుంచి సరియైన రిటర్న్ గిఫ్ట్ తప్పకుండా ఇవ్వాలని డిమాండ్ చేశారు. భారత హోంశాఖ నుండి తగిన చర్యలు తీసుకోవాలని రాచమల్ల సురేష్ అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ హోంశాఖ మంత్రి అమీత్షా ఈ సమయంలో నిర్ణయాత్మకంగ వ్యవహరించి మరణించిన కుటుంబాలను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హిందువులపై మరొకసారి దాడి జరగకుండా కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఇలాంటి తప్పులు ఎవరు చేసినా తప్పేనని సమర్థించకుండా వారిని వెంటనే శిక్షించే విధంగా చూడాలని అన్నారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదులను పట్టుకొని ప్రజాక్షేత్రంలోనే శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. కాశ్మీర్ ప్రాంతంలో ప్రశాంత వాతావరణ నెలకొనే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అక్కడ ప్రజలకు భరోసా కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. మరణించిన కుటుంబాలకు ధైర్యాన్నిచ్చే విధంగా మద్దతు తెలపాలని కోరారు.ఇలాంటి సంఘటనలు దేశంలో ఎక్కడ జరగకుండా కేంద్ర ప్రభుత్వం కట్టి చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం అని ఆయన విజ్ఞప్తి చేశారు.

## తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్‌కు బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెళ్లి రోజు శుభాకాంక్షలు వెల్లువ



యాచారం, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 23): తెలంగాణ మొదటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కు బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సోషల్ మీడియా వేదికగా వేలాది మంది పెద్ద ఎత్తున బుధవారం రోజు కెసిఆర్ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు బి ఆర్ ఎస్ నాయకులు మాట్లాడుతూ... తెలంగాణ ప్రదాత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, తెలంగాణ మార్గదర్శకుడు కెసిఆర్ పెళ్లిరోజు ఒక పండుగ రోజు అని అన్నారు. ఎన్నో ఏళ్ల కల, ఎంతోమంది ప్రాణ త్యాగం వృధా కాకూడదు, నా ప్రజలు, నా తెలంగాణ అని పోరాడి, తెలంగాణ ప్రజలను సంఘటితం చేసి రాష్ట్రాన్ని సాధించుకుని తెలంగాణ ప్రజల కళ సాకారం చేసిన గొప్ప మహానుభావుడు కెసిఆర్ అని కొనియాడారు. పాలకపక్షంగా తెలంగాణను నెంబర్ వన్ గా తీర్చిదిద్దిన ఘనత కెసిఆర్ కు దక్కుతుందని, మాయమాటలకు మోసపోయిన తెలంగాణ ప్రజలు, నేడు కాంగ్రెస్ పాలనలో శిక్ష అనుభవిస్తున్నామని, కెసిఆర్ పాలన ఎంతో ఘనమని సోషల్ మీడియా వేదికగా, ప్రత్యక్షంగా, పరోక్షంగా గొంతు ఎత్తి చాటుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యాచారం టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తున్న పడకంటి వెంకటేష్. మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( ఏప్రిల్ 24): మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ వెంకటేశ్ మాట్లాడుతూ మంగళవారం నాడు జరిగిన ఉగ్రవాద దాడుల లొ మృతిచెందిన ప్రతి ఒక్కరికీ ఆ దేవుడు ఆత్మశాంతి కలగాలని వెంకటేష్ పటేల్ కోరారు. ఉగ్రవాదులు దాడి చేసిన 26. మందిని బలిగొన్న అమాయక ప్రజల పై దాడిని తీవ్రంగా కందిస్తున్ననాని ఆయన తెలిపారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం వెంటనే వారి నీ ఉరి తీయాలని ఆయన కోరారు. మృతుల కుటుంబాల ను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

ఉగ్రవాద దాడిని తీవ్రంగా కండిస్తున్న
- పడకంటి వెంకటేష్. మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్.
జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( ఏప్రిల్ 24): మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ వెంకటేశ్ మాట్లాడుతూ మంగళవారం నాడు జరిగిన ఉగ్రవాద దాడుల లొ మృతిచెందిన ప్రతి ఒక్కరికీ ఆ దేవుడు ఆత్మశాంతి కలగాలని వెంకటేష్ పటేల్ కోరారు. ఉగ్రవాదులు దాడి చేసిన 26. మందిని బలిగొన్న అమాయక ప్రజల పై దాడిని తీవ్రంగా కందిస్తున్ననాని ఆయన తెలిపారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం వెంటనే వారి నీ ఉరి తీయాలని ఆయన కోరారు. మృతుల కుటుంబాల ను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్

# తుర్కయంజాల్‌లో పోచంపల్లి కో- ఆపరేటివ్ అర్బన్ బ్యాంకును ప్రారంభించిన మల్ రెడ్డి రాం రెడ్డి



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( ఏప్రిల్ 23) : తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన పోచంపల్లి కో- ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు 11వ బ్రాంచ్ ను రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాం రెడ్డి బ్యాంక్ చైర్మన్ తడక రమేష్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా రాం రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన సేవలను అందించాలని అన్నారు. అతి తక్కువ సమయంలోనే పోచంపల్లి బ్యాంక్ కు సంబంధించి 11 బ్రాంచ్ లను ప్రారంభించడం హర్షించదగ్గ విషయమన్నారు. అనంతరం చైర్మన్ తడక రమేష్ మాట్లాడుతూ ఖాతాదారులు అతి తక్కువ బ్యాలెన్స్ తో ఖాతా ఓపెనింగ్ చేసుకోవచ్చని, కరెంట్ ఖాతా సదుపాయం ఉందని తెలిపారు.ఆధార్ కార్డు అనుసంధాన%శీ% తో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల ద్వారా వచ్చే సబ్సిడీలు, నగదు బదిలీలు, ఉపాధి హామీ నగదు పొందే సౌకర్యం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్, టెస్కాబ్ చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య, సీనియర్ నాయకులు గుండా ధనరాజ్, పుల్ల గుర్రం విజయానంద్ రెడ్డి, బ్యాంకు వైస్ చైర్మన్ భారత రాజేంద్రప్రసాద్, బ్యాంకు డైరెక్టర్లు, కర్నాటి వెంకట బాలసుబ్రమణ్యం, ఏలే హరి శంకర్, సూరేపల్లి రమేష్, రాపోలు వేణు, గుండు కావ్య, కర్నాటి భార్గవి, కొండమడుగు ఎల్లస్వామి, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షఫలితాల్లో సత్తాచాటిన విద్యార్థిని




ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 23) : ఇంటర్మీడియట్ ఫలితాల్లో కల్వకుర్తిలోని న్యూ ఎరా జూనియర్ కళాశాలలో విద్యను అభ్యసించిన.ఆమనగల్లు పట్టణానికి చెందిన జోయా కరీం ఇంటర్మీడియట్ బైపిసిలో 980 మార్కులు సాధించి సత్తా చాటింది. తండ్రి అబ్దుల్ కరీం ప్రైవేటు డ్రైవర్ పేదింటి విద్యార్థిని బాగా చదువుకొని ఉత్తమ ఫలితాలు సాధించడం పట్ల తల్లిదండ్రులు గురువులు పట్టణవాసులుఆనందం వ్యక్తం చేస్తున్నారు. తన తల్లిదండ్రుల సహకారంతో భవిష్యత్తులో మరిన్ని పోటీ పరీక్షలలో సత్తా చాటుతానని ఆమె ధీమా వ్యక్తం చేశారు. రాబోవు రోజుల్లో మంచిగా చదువుకొని ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని లక్ష్యం దిశగా పయనిస్తానని జోయా కరీం ఆశాభావం వ్యక్తం చేశారు.

## దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం

# ఎంతగానో కృషి చేస్తుంది .....

- తనవంతు సహాయ సహకారాలు అందిస్తా
- ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెల్లడి



**తాండూరు,మేజర్ న్యూస్(ఏప్రిల్ 23):** దేవాలయాల అభివృద్ధి కోసం ప్రభుత్వం అన్నీ రకాల సహాయ సహకారాలు అందిస్తుంది అని, అదే విదంగా తన వంతుగా అన్నీ సహాయ సహకారాలు చేస్తా అని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు.తాండూరు పట్టణంలోని శ్రీ శ్రీ శ్రీ సద్గురు పొట్లి మహారాజ్ దేవాలయం కు బుధవారం నాడు చేసిన నూతన పాలక వర్గం ప్రమాణ స్వీ కార కార్యక్రమం కు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.... టెంపుల్స్ అభివృద్ధి కి ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని, ప్రభుత్వం నియమించిన పాలకవర్గాలు కూడ అభివృద్ధి కి కృషి చేయాలి అని అన్నారు. దేవాలయం కు వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించాలి అని పేర్కొన్నారు.తాండూరు లోఅన్నీ దేవాలయాలకు దాదాపుగా పాలకవర్గాలను నియమించడం జరిగింది అని అన్నారు. ఈ టెంపుల్ నూతన చెర్మన్ ప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ దేవాలయం ను మరింత అభివృద్ధి చేయాలి అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.నూతన పాలకవర్గం చేత ఈ ఓ నరేందర్ ప్రమాణస్వికరం చేయించారు. నూతన ప్రతినిధులను ఎమ్మెల్యే సన్మానం చేశారు, అలాగే తాండూరు టౌన్ లో వివిధ చోట్ల జరిగిన శుభ కార్యక్రమాలల్లో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పాల్గొని నూతన వధు వరులను ఆశీర్వాదించారు. ఈ కార్యక్రమాలల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధార సింగ్, తాండూరు నియోజకవర్గం ఏ బ్లాక్ ప్రెసిడెంట్ లొంకా నర్సిములు, నేతలు బంటు వేణుగోపాల్, ప్రభాకర్ గౌడ్, నర్సిములు, తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా సోమేశ్వర స్వామి కళ్యాణ మహొత్సవం....

- పాల్గొన్న నాయకులు- భక్తులు



**పూడుర్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 23):** సోమేశ్వర స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని మాజీ సర్పంచ్ నవ్య నరసింహ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని భ్రమరాంబ సహితీ సోమేశ్వర స్వామి కళ్యాణ మహొత్సవం లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.కన్నుల పండుగగా, వైభవంగా కొనసాగిన కళ్యాణ మహొత్సవ కార్యక్రమానికి పలువురు రాజకీయ నాయకులు హాజరై సోమేశ్వర స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా సొసైటీ డైరెక్టర్, మాజీ చైర్మన్ నరసింహ రెడ్డి మాట్లాడుతూ..స్వామివారి కరుణాకటాక్షాలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు. ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందని ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికను అలవర్చుకోవాలని సూచించారు.ఈ ఆర్థిక సంవత్సరంలో వర్షాలు సమృద్ధిగా పడి రైతుల ఇంట సిరుల పంటలు పండాలని స్వామివారిని కోరినట్లు తెలిపారు అనంతరం భక్తులకు అన్నదాన ప్రసాదాలు ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫిలిం సెన్సార్ బోర్డ్ సభ్యులు బిజెపి సీనియర్ నాయకులు మల్లేష్ పటేల్ గ్రామ పెద్దలు మల్లేశం, బసవరాజు,సోమనాథ్, రామలింగం,సురేష్,అనంత రాములు,రవీందర్, బుచ్చప్ప,మధు గౌడ్, రవీందర్ గౌడ్,శ్రీనివాస్ గౌడ్, మధుసూదన్ రెడ్డి

## విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు....

- మీ పిల్లల భవిష్యత్తు మా బాధ్యత
- తల్లిదండ్రుల సమావేశంలో డిఈఓ రేణుకాదేవి



**పూడుర్, మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 23):** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన,టెక్నాలజీతో కూడిన విద్యను అందిస్తున్నామని డిఈఓ రేణుక దేవి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని కంకల్ ప్రాథమిక/ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్ మీటింగ్ కు ముఖ్యఅతిథిగా హాజరైనారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు పునాది అని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యా బలోపేతానికి ఏఐ వంటి నూతన విధానాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు.మీ పిల్లల భవిష్యత్తు మా బాధ్యత అని పాఠశాల అభివృద్ధిలో తల్లిదండ్రుల భాగస్వామ్యం ఎంతో అవసరం అన్నారు. అనంతరం ఎంఈఓ సాయి రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులకు కావలసిన మౌలిక వసతులు ప్రభుత్వ పాఠశాలలో సమృద్ధిగా ఉన్నాయని తెలిపారు. సమావేశ అనంతరం విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు, ప్రోగ్రెస్ కార్డులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఏఎంఓ రామ్ మఫ్తా, జిహెచ్ఎం పుష్ప,హెచ్ఎం లక్ష్మణ్,చైర్మన్ లు సోనీ, ప్రమీల, ఉపాధ్యాయులు చంద్రశేఖర్,ఈశ్వరరావు, శ్రీను,నాయుడు,సతీష్, ఈశ్వర్,సిఆర్పిలు జంగయ్య,గాలయ్య విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.


## పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న దోమ బీ ఆర్ ఎస్ నాయకులు.....



**దోమ, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 23):** దోమ ఎస్ జీ గార్డెన్ ఇమ్మడి వారి సాయి వర్షిణి సాయి–సాయి తరుణీ నూతన వస్త్ర అలంకరణ.దోమ కు చెందిన వడ్డే రాములు కూతురు మాదవి –శ్రీనివాస్..దాదాపుర్ బీమయ్య సోదరుడు భువనేశ్వరి –నరేష్ కుమార్..మల్లేపల్లి జోగు కాషప్ప కుమారుడు లావణ్య –నరేష్ వివాహల తో పాటు దిర్సంపల్లి సర్వా రెడ్డి నూతన గృహ ప్రవేశల్లో పాల్గొన్న దోమ మండల సర్పంచుల సంగం మాజీ అధ్యక్షులు కె. రాజిరెడ్డి పార్టీ అధ్యక్షులు గోపాల్ గౌడ్,మాజీ జడ్పీటీసీ బోయిని లక్ష్మయ్య,మల్లేపల్లి సర్పంచ్ అంజిలయ్య, వార్డ్ సభ్యులు వసంత రావు, పత్రిక విలేకరి శివ భాస్కర్ పాల్గొని ఆశీర్వదించారు.

## వివిధ శుభ కార్యక్రమాలల్లో పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విఫ్ మహేందర్ రెడ్డి ......

నూతన వధు వరులను ఆశీర్వాదించిన పట్నం



పెండ్లి వేడుకల్లో పాల్గొన్న పట్నం.

**తాండూరు, మేజర్ న్యూస్ : (ఏప్రిల్ 23):** తాండూరు పట్టణంలోని వివిధ పంక్షన్ హాల్స్ లల్లో బుధవారం నాడు జరిగిన శుభ కార్యక్రమాలల్లో ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.పలువురు పార్టీ శ్రేణులు, తదితరులతో కలిసి మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి నూతన వధు వరులను ఆశీర్వాదించారు.ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు వివిధ ప్రోగ్రామ్స్ లల్లో పాల్గొని బిజీ బిజీ గా గడిపారు.ఈ కార్యక్రమలల్లో రాష్ట్ర టీ పి సి సి ప్రచారసమన్వయ కర్త కరణం పురుషోత్తం రావు, బషీరాబాద్ మార్కెట్ కమిటీ చెర్మన్ మాధవ రెడ్డి, సొసైటీ చెర్మన్ వెంకట్ రాం రెడ్డి, నేతలు శంకర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, మాణిక్ రెడ్డి, అజయ్ ప్రసాద్, దానరాజ్, శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ శ్రీమతి పర్మిళ, భగవాన్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నేత శ్రీనివాస్ రెడ్డి ని సన్మానం చేసిన టెంపుల్ పాలకవర్గం

## పాలకవర్గం ను అభినందించిన బుయ్యని



శ్రీనివాస్ రెడ్డి ని సన్మానం చేస్తున్న దృశ్యం

**తాండూరు, మేజర్ న్యూస్ :(ఏప్రిల్ 23):** లతాండూరు పట్టణంలోని శ్రీ సద్గురు పొట్లి మహారాజ్ దేవాలయం కు బుధవారం నాడు నూతనంగా ప్రమాణ స్వికరం చేసిన కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ కి చెందిన సీనియర్ నేత, మరియు ఆర్ బి ఓ ఎల్ ప్యాక్టరీ అధినేత ఐన బుయ్యని శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.కొత్తగా ప్రమాణ స్వీ కరం చేసిన పాలక వర్గం ను శ్రీనివాస్ రెడ్డి అభినందించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి ని టెంపుల్ చెర్మన్ ప్రసాద్ గౌడ్ తో పాటు పాలకవర్గం ప్రతినిధులు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమం లో టెంపుల్ ఈ ఓ నరేందర్, హనుమాన్ టెంపుల్ చెర్మన్ శంకర్, వ్యాపార వేత్త రవి, తదితరులు పాల్గొన్నారు.

## నేడు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 23):**



కొడంగల్ తహసిల్దార్ కార్యాలయంలో గురు వారం లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేయనున్నట్లు తహసిల్దార్ బీ.విజయకుమార్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కొడంగల్ మండలంలోని అంగడి రైచూర్, చిన్న నందిగామ, చిట్లపల్లి, ఇందనూర్, కొడంగల్, పర్సాపూర్, ప్యాలమద్ది, రావులపల్లి, రుద్రారం గ్రామాలకు చెందిన 24 మందికి చెక్కులు మంజూరైనట్లు తెలిపారు. ఎస్సీ–2, ఎస్టీ–3, బీసీ–14, మైనారిటీ–5 చెక్కులు మంజూరైనట్లు పేర్కొన్నారు. గురువారం ఉదయం 11 గంటలకు స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో చెక్కులను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

# భూ సమస్యల పరిష్కారానికే భూ భారతి...

## ◆జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**బొంరాస్ పెట్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 23):** పరిష్కృతంగా వున్న భూమి సమస్యల పరిష్కారానికి భూ భారతి ఎంతగానో దోహద పడుతుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.బుధవారం వారం బొంరాస్ పేట్ మండలం రైతు వేదికలో భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ మాట్లాడుతూ... రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి నూతన చట్టాన్ని ప్రవేశపెట్టిందని కలెక్టర్ అన్నారు.కొత్త చట్టం ద్వారా లావాదేవీలు సేవలు, రిజిస్ట్రేషన్, ముటేషన్, నిషేధిత భూములు, ఆర్ ఓ ఆర్ మార్పులు చేర్పులు, సాదా బైనామాలు వంటి సేవలు సులభతరం అవుతుందని ఆయన తెలిపారు.ప్రభుత్వం ప్రజలకు సరళంగా ఉండే విధంగా గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి రూపొందించడం జరిగిందని ఆయన ప్రజలకు తెలియజేశారు. ప్రజలు ప్రభుత్వ కార్యాలయ చుట్టూ తిరగకుండా గ్రామాల్లోకి ప్రజలు దగ్గరకు అధికారులు వచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉన్న అసైన్మెంట్, సాదా బైనమాలు, పాసు పుస్తకాలలోని సమస్యలను పరిష్కరించేందుకు కొత్త ఆర్ఓఆర్ చట్టం ఎంతగానో దోహదపడుతుందని కలెక్టర్ తెలిపారు. గ్రామీణ ప్రజల భూ సమస్యలు పరిష్కరించినట్లయితే ప్రభుత్వ పథకాలైన రైతు బీమా, రైతు భరోసా, ప్రభుత్వ పథకాలను పొందగలుగుతారని ఆ



దిశగా రెవెన్యూ యంత్రాంగం పని చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. రైతులు సమస్యలను తెలుసుకునేందుకు తహసిల్దార్ కార్యాలయల్లో హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేసి అధికారులను అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. జూన్ 2వ తేదీ నుండి నూతన చట్టం భూభారతి పోర్టల్ ద్వారా భూ సమస్యల పరిష్కార దిశగా పనిచేస్తామని కలెక్టర్ తెలిపారు. భూ సమస్యలను మండల, డివిజన్, జిల్లా స్థాయిలో పరిష్కరించుకునే విధంగా భూభారతిలో మంచి అవకాశం ఇవ్వడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా వివిధ సమస్యలపై ప్రజల నుండి వినతి పత్రాలను స్వీకరించారు.అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు, ఇటీవల ఆసుపత్రి మరమత్తు పనులను ప్రారంభించిన సందర్భంగా త్వరలో పూర్తి చేయాలని వైద్యాధికారి హేమంత్ కుమార్ కు సూచించారు. ఆసుపత్రిలో రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు సంబంధిత అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ప్రసవాలకు వచ్చే గర్భిణీ స్త్రీలకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా, సిబ్బంది అందుబాటులో ఉండి సమయస్ఫూర్తితో రోగులకు సేవలు అందించాలని, ఆస్పత్రి సిబ్బందికి సూచించారు. ఆస్పత్రిలోనే వివిధ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి, తహసిల్దార్ పద్మావతి, ఎంపీడీఓ వెంకన్న గౌడ్ , మండల వ్యవసాయ అధికారి తులసి, ఆర్ఐ శిరీష,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నరసింహులు గౌడ్, పి ఎస్ ఎస్ చైర్మన్, అంజిల్ రెడ్డి, రామచంద్రారెడ్డి, వెంకటరాములగౌడ్, మల్లికార్జున్ నర్సింలు నాయుడు, మల్లేష్, బాల్రాజ్ గౌడ్, వీరేశం, అడ్వకేట్ సంతోష్ కుమార్, ప్రకాష్ గౌడ్ భీమయ్య గౌడ్, కృష్ణ, నర్సింలు, ఆయా గ్రామాల చెందిన రైతులు, గ్రామస్తులు తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఏర్పుమల్ల ఐకెపి వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా

## తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ లింగ్యానాయక్....



**బొంరాస్పేట్, మేజర్ న్యూస్( ఏప్రిల్ 23):** వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ బొంరాస్ పేట్ మండల పరిధిలోని ఏర్పుమర్ల గ్రామం లోని ఐకెపి వరి కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా సెంటర్ కి వచ్చిన దాన్యమును వెంటనే రైతుల నుంచి కొనుగోలు చేసి టాకింగ్ చేసిన విధంగా రైస్ మిల్లులకు వరి ధాన్యం వెంటనే పంపవలసిందిగా కొనుగోలు కేంద్ర నిర్వాహకులను ఆదేశాలు ఇచ్చారు. ఇప్పటికే వికారాబాద్ జిల్లాలో 128 వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని చెప్పారు. ఇప్పుడే కోతలు మొదలైనట్లుగా తెలుపుతూ పూర్తిస్థాయిలో నెలాఖరుకల్లా అన్ని కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం వస్తుందని తెలియజేయడం జరిగింది, అంతేకాకుండా గౌరారం గ్రామంలోని శ్రీ సాయి రైస్ మిల్లు ను తనిఖీ చేశారు.సంబంధిత రైస్ ని కూడా వెంటనే సీఎంఆర్ దాన్యం ప్రభుత్వమునకు చెల్లించాలని రైస్ మిల్ యాజమాన్యాన్ని ఆదేశించారు. అంతేకాకుండా బ్యాంక్ గ్యారంటీ కూడా ఇవ్వాలని అందరి రైసుమిల్లర్స్ కి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ వి మోహన్ బాబు, డిఎం డి.మోహన్ కృష్ణ, డిప్యూటీ తాసిల్దార్ గణపతి, తదితరులు పాల్గొన్నారు.



## ఉరుములు మెరుపులతో

# పిడుగుపాటు

## ◆సాయంత్రం ఐదు 15 నిమిషాలకు పిడుగు

**బషీరాబాద్ మేజర్ న్యూస్ ఏప్రిల్ 23) :** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం పరిధిలోని క్యాద్గిరా గ్రామంలో వడ్డెర కాలనీలో పుష్పలత గౌడ్ అనే హెూటల్ పై పిడుగుపాటు కరెంటు మీటర్ ధ్వంసం. అదే గ్రామంలో దాదాపుగా 10 టీవీ టీవీలు కాలిపోయినట్టు సమాచారం.



## మదర్ తెరిసా లో టెక్స్ అకాడమీ చేత

# ఉచిత కంప్యూటర్ కోర్సులు

**ఘట్కేసర్, మేజర్ న్యూస్(ఏప్రిల్, 23):** ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని మదర్ తెరిసా కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో టెక్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఫార్మసీ విద్యార్థిని,విద్యార్థులకు ఉచితంగా కంప్యూటర్ కోర్సులను అందించడానికి ఫార్మసీ విభాగాలకు చెందిన విద్యార్థులను ఎంపిక చేసేందుకు ఉచిత ఆన్లైన్ స్కాలర్షిప్ పరీక్ష నిర్వహించారు. పరీక్షలో విజయం సాధించిన విద్యార్థిని,విద్యార్థులకు ఉచిత కంప్యూటర్ కోర్సులను అందించనున్నారు. ఈ సందర్భంగా ఉచిత ఆన్లైన్ పరీక్షను నిర్వహించినందుకు మదర్ తెరిసా కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ప్రొఫెసర్ కమ్ ప్రిన్సిపాల్ డాక్టర్ పూర్ణ అరవింద రెడ్డి టెక్స్ అకాడమీకి ధన్యవాదాలు తెలియజేశారు. ఉచిత స్కాలర్షిప్ పరీక్ష లో విజయం సాధించిన ఎం. సూరజ్ గౌడ్, బి.వినయ్ కుమార్, జి. మత్స్యగిరి లు ఈ సదావకాశాన్ని వినియోగించుకొని జీవితం లో ఉన్నతా శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఉచిత ఆన్లైన్ పరీక్షను నిర్వహించినందుకు మదర్ తెరిసా కాలేజ్ ఆఫ్ ఫార్మసీ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి.రామ్చందర్ మాట్లాడుతూ ఇలాంటి ఉచిత స్కాలర్షిప్ పరీక్ష కోర్సులు, ప్లేస్మెంట్ అందించే డ్రైవ్లు విద్యార్థుల ప్రకాశవంతమైన కెరీర్కు ఖచ్చితంగా సహాయపడతాయని అన్నారు. డాక్టర్.చల్లా ప్రదీప్ ఫార్మ్.డి విభాగాధిపతి మాట్లాడుతూ ఉచిత స్కాలర్షిప్ పరీక్ష లో విజయం సాధించిన విద్యార్థులకు ఈ సదావకాశాన్ని వినియోగించుకొని జీవితంలో ఉన్నతా శిఖరాలను అధిరోహించి జీవితం లో స్థిరపడాలని కోరుకున్నారు.డా. దేవర రాజ్కుమార్ పరీక్ష విభాగం విభాగాధిపతి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు జీవితంలో నిరంతర కృషి తపనతో ఎన్నో విజయాలు సాధించవచ్చన్నారు. కార్పొరేట్ కమ్యూనికేషన్స్ మేనేజర్ మోహన్ దాస్ ఉచిత స్కాలర్షిప్ పరీక్ష లో విజయం సాధించిన వారికి కోర్సులు పూర్తయిన తర్వాత విద్యార్థులకు ఉద్యోగాలు కల్పిస్తామని టెక్స్ అకాడమీ గ్రూప్ ఆఫ్ కంపెనీల్లో ఉద్యోగులుగా ప్రవేశాలు కల్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు రాజశేఖర్, నీల, షాలిని, భాంధవి, ఎన్. శ్రావ్య, విజయ్ కుమార్ విద్యార్థులు అనిష్ రెడ్డి, చంద్రకాంత్, సంతోష్, శిరీష,మదర్ తెరిసా కాలేజ్ ఆఫ్ ఫార్మసీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయ ఉద్యోగం గౌరవమైనది

## - మండల ప్రత్యేకాధికారి సత్యనారాయణ పెద్దేముల్లో ఘనంగా పాఠశాల వార్షికోత్సవ వేడుకలు




కార్యక్రమంలో మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి సత్యనారయణ,

**పెద్దేముల్, మేజర్ న్యూస్ (ఎప్రిల్ 23 ):**
ఉపాధ్యాయ ఉద్యోగం గౌరవ మైనదని మండల ప్రత్యేకాధికారి సత్యనారాయణ అన్నారు. బుధ వారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అథితిగ హాజరై మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో శ్రమిస్తే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని మండల ప్రత్యేకాధికారి సత్యనారాయణ అన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం అన్ని వసతులు కల్పించడం జరుగుతుంద న్నారు. సమాజంలో ప్రభుత్వ ఉద్యోగాలల్లో ఉపాధ్యాయ ఉద్యోగం గౌరవమైనదన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జీ ఎంపీడీఓ రతన్ సింగ్, ఎంఈఓ నర్సింగ్గారావు, మహిళ సంఘం మాజీ అధ్యక్షురాలు శోభరాణి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు విద్యాసాగర్,అంగ్ల ఉపాధ్యాయుడు ద్యావరి నరేందర్రె డ్డితో పాటు విద్యార్థులు తల్లి తండ్రులు తదితరులు పాల్గోన్నారు.




సాంస్కృతికి కార్యక్రమాలు చేస్తున్న విద్యార్థులు

## ఉగ్రవాదుల దాడికి నిరసనగా ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీ



**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 23)**
జమ్మూకాశ్మీర్ లో ఉగ్రవాదుల దాడిలో అమరులైన వారికి బుధవారం కుల్కచర్ల ప్రధాన చౌరస్తాలో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. పార్టీలకు అతీతంగా కొవ్వొత్తులతో నాయకులు పాల్గొని ర్యాలీ నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు. దాడికి పాల్పడిన ఉగ్రవాదుల పై భారత ప్రభుత్వం ప్రతీకార చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మృతి చెందిన వారికి హమార్ హై అంటు నినాదాలు చేశారు.

## ఘనంగా చౌడాపూర్ లో పీఎం శ్రీ వార్షికోత్సవ వేడుకలు....

**చౌడాపూర్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 23 ):**




చౌడాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారము పీఎం శ్రీ పాఠశాల వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు,క్రీడలు, వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించి పాఠశాల అభివృద్ధికి మరింత విద్యార్థుల కృషి కూడా అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో చౌడాపూర్ ఎం ఈ ఒ రాంచందర్, కుల్కచర్ల ఎం ఈ ఒ అహ్మద్ హబీబ్,పాఠశాల చైర్మన్ అలవేలు ,ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున్,వివిధ రాజకీయ పార్టీల అధ్యక్షులు, యువజన సంఘాల నాయకులు,పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## కాశ్మీర్ లో జరిగిన ఉగ్రవాదుల హింసకు నిరసనగా

# వికారాబాద్ లో ర్యాలీ



**వికారాబాద్ మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 22 ):**
కాశ్మీర్లో జరిగినటు వంటి ఉగ్రవాదుల హింసకు నిరసనగా బుదవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో సాయంత్రం ఆలం పల్లి నుండి ఎన్టీఆర్ చౌరస్తా వరకు ర్యాలి నిర్వహించారు. ఉగ్రదాడిలో మరణించిన పర్యాటకులకు సంతాపం తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పట్టన ప్రజలు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.

కాశ్మీర్ లో జరిగిన ఉగ్రవాదుల నిరసనగా ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

## రేపు భూభారతి పై అవగాహన సదస్సు.....

### దోమ మండల తహశీల్దార్ పురుషోత్తం



**దోమ, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 23)**
:తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి నూతన ఆర్ ఓ ఆర్ చట్టంపై దోమ మండల పరిధిలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల తహశీల్దార్ పురుషోత్తం బుధవారం పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఉదయం 11 గంటలకు భూభారతి పోర్టల్ పై అవగాహన సదస్సు నిర్వహిస్తామని తెలిపారు. ఈనెల 19 నుండి 26 వరకు మండలాల వారిగా నిర్వహించేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేశారని అన్నారు. భూభారతి పోర్టల్ వివాదాల పరిష్కారం చేయడానికి ఎంతగానో దోదపడుతుందని తెలిపారు. రైతులను ప్రజలను ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలనే ఆలోచనతో ఈ సదస్సు నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున ఈ సదస్సులో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఆయన కోరారు.

## ఉరుములు ,మెరుపుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...

### ఎస్సై శంకర్



**బషీరాబాద్ ,మెజర్ న్యూస్ (ఏప్రిల్ 23) :**
ఉరుములు, మెరుపుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ శంకర్ తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. గత కొద్ది రోజులుగా వాతావరణం లో అనేక మార్పులు జరుగుతున్నాయని, ఈ సందర్భంలో అక్కడక్కడ ఉరుములు ,మెరుపులతో వర్షాలతో పాటు పిడుగులు పడుతున్నాయన్నారు. ప్రజలకు ప్రమాదం పొంచి ఉందని,వర్షం కురిసే సమయంలో పాత ఇండ్లలో కూలడానికి వచ్చిన ఇండ్లలో ఉండకూడదని తెలిపారు. వర్షం కురిసే సమయంలో కరెంటు వైర్ల దగ్గర స్తంభాల దగ్గర ప్రజలు వెళ్లరాదని పూర్తి జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. అత్యవసరమైతే బషీరాబాద్ పోలీస్ అధికారులకు సంప్రదించాలని ఆయన కోరారు.

## కాశ్మీర్లో జరిగిన ఉగ్రవాదుల హింసకు నిరసనగా - పెద్దేముల్లో యువకులు ర్యాలీ

**పెద్దేముల్, మేజర్ న్యూస్ (ఎప్రిల్ 23 ):**
కాశ్మీర్లో జరిగినటు వంటి ఉగ్రవాదుల హింసకు నిరసనగా బుదవారం పెద్దేముల్ మండల కేంద్రంలో సాయంత్రం యువకులు బస్టాండ్లో క్యాడిల్లో ర్యాలి నిర్వహించారు. ఉగ్రదాడిలో మరణించిన పర్యాటకులకు సంతాపం తెలియచేయడం జరిగింద ని యువ కులు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పెద్దేముల్, బుద్దారంతో పాటు పలు గ్రామాల యువకులు తదితరులు పాల్గోన్నారు.



కాశ్మీర్ లో జరిగిన ఉగ్రవాదుల నిరసనగా పెద్దేముల్లో ర్యాలీ

# పట్టుదలతో చదివి లక్ష్యాన్ని చేరుకోవాలి : చేవెళ్ల ఆర్డీవో చంద్రకళ

## –ప్రతిభ చాటిన విద్యార్థులకు విగ్నేష్‌గౌడ్ ఆర్థిక సహాయం





చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 23) : విద్యార్థులు పట్టుదలతో చదివి అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని ఆర్డీవో చంద్రకళ అన్నారు. ఇంటర్మీడియట్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల విద్యార్థులు శృతిలయ రూ.10వేలు, గాయత్రి భార్గవి, వర్షిత, కిరణ్‌గౌడ్, సంజన, అక్షయ, హాసిని, స్పూర్తి, నస్రా సుల్తానా రూ.5వేల చొప్పున బీఆర్ఎస్ యువనాయకులు కందికొండ విగ్నేష్‌గౌడ్ మంచి మనస్సుతో ఆర్థిక సహాయం అందజేశారు. ఈసందర్భంగా ఆర్డీవో చంద్రకళ మాట్లాడుతూ.... విద్యార్థులు ప్రయత్నాలు మనుకోవద్దని, పట్టుదలతో చదివి అనుకున్న లక్ష్యాలను సాధించాలని సూచించారు. కార్పోరేట్ కళాశాలలో కంటే ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో చదివిన విద్యార్థులే ఐఏఎస్, ఐపీఎస్, ఇతర ఉన్న శాఖల ఉద్యోగాలు సాధిస్తారన్నారు. విద్యార్థులు లక్ష్యాలను సాధించే వరకు తల్లిదండ్రులు పిల్లలను ప్రోత్సాహించాలని సూచించారు. కష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చున్నారు. ఇంటర్మీడియట్‌లో మంచి ప్రతిభ చాటిన విద్యార్థులను ప్రోత్సహించిన విగ్నేష్‌గౌడ్‌ను ఆర్డీవో అభినందించారు. అనంతరం బీఆర్ఎస్ యువనాయకులు విగ్నేష్‌గౌడ్ మాట్లాడుతూ.... కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు తన ప్రోత్సహం ఉంటుందని, విద్యార్థులు మరింత కష్టపడి చదివి ఉన్నతస్థానాలకు చేరుకోవాలన్నారు. 10వ తరగతిలో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఆర్థిక సహాయం అందిస్తానని తెలిపారు. అనంతరం విద్యార్థులను శాలువాతో సన్మానించి అభినందించారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణయ్య, సీఐ భూపాల్ శ్రీధర్, మండల వైద్యాధికారి పురన్‌దాస్, వివేకానంద కళాశాల ప్రిన్సిపాల్ జైపాల్‌రెడ్డి, శ్రీచైతన్య కళాశాల డైరెక్టర్ మనోహర్‌రెడ్డి, ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు ఆంజనేయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు ఉన్నారు.

# ఈదురు గాలికి లేచిపోయిన ఇంటి పైకప్పు

★ ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్న బాధితులు



మంచాల, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 23) : ఈ నెల 21న వీచిన భారీ ఈదురుగాలులకు మండలంలోని నోముల గ్రామానికి చెందిన పల్లాటి జనార్దన్ ఇంటి పైకప్పు లేచిపోయింది. భారీ ఈదురుగాలులకు ఇంటిపై వేసుకున్న రేకులు వీధిలో చిందరవందరగా పడిపోయాయి. ఎటువంటి ప్రాణాపాయం జరగలేదు. నిరుపేద కుటుబం కావడంతో ప్రభుత్వం తమకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి ఆదుకోవాలని బాధితుడు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నాడు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకోవాలి

★ పిఏసిఎస్ డైరెక్టర్ జెనిగె వెంకటేష్ ★ ఇంటర్‌లో రాష్ట్ర 6వ ర్యాంక్ సాధించిన విద్యార్థులకు సన్మానం



మంచాల, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 23) : విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగాలని పిఏసిఎస్ డైరెక్టర్ జెనిగె వెంకటేష్ అన్నారు. ఇటీవల వెలువడిన ఇంటర్ ఫలితాలలో మండలంలోని చెన్నారెడ్డి గూడ గ్రామానికి చెందిన విద్యార్థులు బి శైలజ, ఆర్ శిరీష, పి స్పందనలకు రాష్ట్ర 6వ ర్యాంక్ రావడంతో బుధవారం పిఏసిఎస్ డైరెక్టర్ జెనిగె వెంకటేష్ వారిని శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామానికి చెందిన విద్యార్థులు నాగోల్‌లోని నాగార్జున జూనియర్ కాలేజిలో విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. విద్యార్థులకు చక్కగా చదువు చెప్పిన నాగార్జున జూనియర్ కాలేజి యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు ఆయన. విద్యార్థులు ఈ సంవత్సరం లాగానే ద్వితీయ సంవత్సరంలో కూడా అత్యుత్తమ ర్యాంక్ సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కిషన్ నాయక్, గ్రామస్థులు వెంకటేష్, భాస్కర్, రాములు, శ్రీను, పరమేష్, లక్ష్మణ్, స్వామి,గోపాల్, రఘు, శంకర్ తదితరులు ఉన్నారు.

# వాగ్దేవి జూనియర్ కళాశాల్లో పరీక్షలు ఏవైనా ఫలితాల్లో మేమే నెంబర్ వన్

★రాష్ట్రస్థాయిలో వాగ్దేవీ విద్యార్థులు స్టేట్ 2,3,4ల్లోటాపర్స్ ★ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించిన కళాశాల యజమాన్యం




బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 23): ఇంటర్మిడియట్ పరీక్ష ఫలితాలలో బాలాపూర్ ఎక్స్ రోడ్లో శ్రీ వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థులు పరీక్షలు ఏవైన ఫలితాలలో మేమే నెం.1 అనే విధంగా తిరుగులేని ఆధిక్యతను ప్రదర్శిస్తూ ప్రభంజనం సృష్టించారు.ఇంటర్ మొదటి సం॥ లో ఎంపీసీ గ్రూప్ లో ఏ. అక్షిత, ఏ. దీపక్, సి. దినేష్ అనే విద్యార్థులు 470 మార్కులకు గాను 467 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో స్టేట్ సెకండ్ టాపర్స్ గా నిలిచారు. అదేవిధంగా పి.జెష్నా, బి.గోపాల కృష్ణ, మార్కులు సాధించీ స్టేట్ తృతీయ టాపర్స్ గా నిలిచారు. మరియు యు. సుజాత, ఎ. దేవి ప్రియ, ఎస్. జీతిన్, పీ. మణికాంత్ రెడ్డి, 465 మార్కులు సాధించి స్టేట్ 4వ టాపర్స్ గా నిలిచారు. అదే విధంగా 460 మార్కులకు పైగా దాదాపు 42 మంది విద్యార్థులు సాధించడం జరిగిందినీ అన్నారు. అంతే కాకుండా బై పి సి లో బి.ప్రణతి 440 మార్కులకు గాను 435 మార్కులు సాధించి స్టేట్ 3వ టాపర్గా నిలిచారు. జూనియర్ ఇంటర్ సి ఇ సి లో 500 మార్కులకు గాను –కె. లావణ్య అనే విద్యార్థిని 490 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరంలో బైపీసీ గ్రూపులో 1000 మార్కులకు గాను కె. సౌమ్య 993 మార్కులు సాధించి స్టేట్ టాపర్గా ఎంపీసీ 1000 కి గాను అద్వైత్, రతన్ చంద్ అనే విద్యార్థులు 991మార్కులు సాంధించి స్టేట్ టాపర్స్ నిలిచారు.. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనుంచిన విద్యార్థులను కళాశాల చైర్మన్ సిద్ధాల బీరప్ప, వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు పోలోజు రవికుమార్ , తిప్పర్తి నరసింహారెడ్డి, అభినందించారు.అదే విధంగా విద్యార్థుల ఫలితాలకై కృషి చేసినందుకు టీచింగ్ మరియు నాన్ టీచింగ్ సిబ్బందిని కూడా మనస్ఫూర్తిగా అభినందించడం జరిగిందని తెలిపారు.

# యువత స్వయం ఉపాధిని ఎంచుకోవడం హర్షణీయం

★ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్దన్ రెడ్డి

★ ఆరుట్లలో జీవన్ డయాగ్నోస్టిక్ సెంటర్ ప్రారంభం



మంచాల, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 23) : ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా యువత స్వయం ఉపాధిని ఎంచుకొని ఆర్థికంగా ఎదగడం హర్షణీయమని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్దన్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఆరుట్ల గ్రామంలో జీవన్ డయాగ్నోస్టిక్ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత స్వయం ఉపాధిని ఎంచుకోవడం ద్వారా తన సొంత కాళ్లపై తాము నిలబడడంతో పాటు మరి కొందరికి ఉపాధి కల్పించడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్, మార సురేష్, పంబాల బుగ్గరాములు, బుట్టి కృష్ణ, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు సికిందర్ రెడ్డి, నాయకులు అశోక్, పంబాల శివ, లక్ష్మణ్ నాయక్, పాండాల శ్రీనివాస్, భాస్కర్, రావుల నాగరాజు, పరమేష్, పంబాల కిషోర్, ఎండి అశ్రఫ్, రాజు, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదాన్ని తరమికొడదాం..!

## షాద్‌నగర్‌లో హిందూ సంఘాల ర్యాలీ




షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 23): ఉగ్రవాదుల దాడిని దేశం తీవ్రంగా పరిగణిస్తుందని, ఉగ్రవాదాన్ని ఎదుర్కునేందుకు ప్రజలంతా ఐకమత్యంతో సిద్ధంగా ఉన్నారని హిందూ సంఘాల నాయకులు అన్నారు. బుధవారం రాత్రి పెహల్గావ్‌లో ఉగ్ర దాడిని నిరసిస్తూ హిందూ సంఘాల ఆద్వర్యంలో బారీ కొవ్వత్తుల ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని కన్యకాపరమేశ్వర ఆలయం నుండి మెయిన్ రోడ్డు ముఖ్య కూడలి వరకు నిర్వహించిన ర్యాలీలో పాకిస్తాన్ ఉగ్రవాదులకు వ్యతిరేఖంగా నినాదాలు చేశారు. అనంతరం మృతి చెందిన కుటుంభాలకు ప్రగాడ సానుబూతి తెలియజేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉగ్రవాదులు, వారికి మద్దతు పలికిన వారికి తగిన గుణపాఠం తప్పదన్నారు. దేశానికి వ్యతిరేఖంగా కుట్ర పన్నుతున్నవారిని వదిలి పెట్టే ప్రసక్తే లేదన్నారు. ఈ కార్యక్రమంలో బారతీయ జనతాపార్టీ నాయకులు నెల్లి శ్రీవర్దన్ రెడ్డి, పాలమూరు విష్ణువర్దన్ రెడ్డి, కక్కునూరు వెంకటేశ్ గుప్తా, హిందూ వాహిని నాయకులు చెట్ల వెంకటేశ్, బీజేపి నాయకులు హరిభూషణ్, వంశీకృష్ణ, నాగిళ్ల ప్రభాకర్, మఠం రాచయ్య, మల్చలం మురళి, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# సత్తా చాటిన విద్యార్థులకు సన్మానం

## –విద్యార్థులకు ఆర్థిక సాయం అందజేత



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 23) : చేవెళ్ల మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ చాటిని శృతిలయ, భార్గవి, వర్షిత, గాయత్రిలను చేవెళ్ల పీఏసీఎస్ చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారు శైలజాఆగిరెడ్డిలు శాలువతో సన్మానించి అభినందించారు. విద్యార్థుల పైచదువుల కోసం తమవంతుగా ఆర్థిక సాయం అందజేశారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకుని తల్లిదండ్రుల కలలను నిజం చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, పీఏసీఎస్ డైరెక్టర్ మధుసూదన్‌రెడ్డి, స్కూల్ ప్రిన్సిపల్ చిన్నపురెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నిర్మాణ కార్మికుల గుదిబండ బయోమెట్రిక్ విధానం రద్దు చేయాలి

## భావన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ఎం నరసింహ డిమాండ్




శంషాబాద్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 23) : భవన నిర్మాణ కార్మికుల ప్రతి సమస్యకు తంబు సిస్టం అనేది అనివార్యంగా మారిన సందర్భంలో తంబు సిస్టం పెట్టలేక ఎంతోమంది కార్మికులు లబ్ధిపంగా లేక పోయారని తక్షణమే తంబు సిస్టం రద్దు చేయాలని ఏఐటియుసి భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ఎం నరసింహ డిమాండ్ చేశాడు.

గత రెండు రోజులుగా జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం నాల్గవ రాష్ట్ర మహాసభలో తీసుకున్న కర్తవ్యాలను తీర్మానాలను ఆయన బుధవారం నాడు జరిగిన ప్రెస్ మీట్ లో తెలియజేశారు మహాసభ చేసిన తీర్మానాలు లేబర్ అడ్డాల దగ్గర మౌలిక సదుపాయాలు కల్పించాలి వలస కార్మికుల చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసి వారి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి భవన నిర్మాణ కార్మికులందరికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తరపున పక్క ఇల్లు నిర్మించి ఇవ్వాలి ముడి సరుకు రేట్లు పెరిగి భవన నిర్మాణాలు ఆగిపోయిన సందర్భంగా కార్మికులకు నష్ట పరిహారం కింద నెలకు 15 రోజుల చొప్పున వేతనాలు చెల్లించాలి. లేబర్ బోర్డు నుండి గాయపడి చనిపోయిన కార్మికులకు 6 లక్షల నుండి పది లక్షలకు ఎక్స్గ్రేషియా పెంచి ఇవ్వాలి నిత్యవసర వస్తువుల ధరలను అరికట్టాలి నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి, భవన నిర్మాణ కార్మికుల పని ప్రదేశాలలో సేఫ్టీ పరికరాలు అమలు చేయాలి కార్మిక సంక్షేమ బోర్డు నిధులను దారి మళ్ళించకుండా కార్మికుల సంక్షేమం కోసం ఖర్చు పెట్టాలి

22 తీర్మానాలు మహాసభ ఏకగ్రీవంగా ఆమోదం చేసినట్లు ఎం నరసింహ తెలిపారు. 75 మందితో నూతన కమిటీ అధ్యక్షునిగా మారగోని ప్రవీణ్ కుమార్ గౌడ్ కార్యనిర్వాక అధ్యక్షునిగా గన్నారం రమేష్ ప్రధాన కార్యదర్శిగా పల్లా దేవేందర్ రెడ్డి నీ మహాసభ ఏకగ్రీవంగా ఎన్నిక చేసిందని విలేకరుల సమావేశంలో పల్లా దేవేందర్ రెడ్డి ప్రకటించారు

ప్రెస్ మీట్ లో ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆహ్వాన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి పర్వతాలు రాష్ట్ర కార్యదర్శిలు కమతం యాదగిరి మల్లికార్జున్ శివశంకర్ ఎస్ మల్లేష్ కోశాధికారి కన్య గారి నరసింహారెడ్డి ఏఐటియుసి రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సామిడి శేఖర్ రెడ్డి రాష్ట్ర కమిటీ సభ్యులు నర్రాగిరి అన్నపు ప్రభు ఈ సమావేశంలో మున్సిపల్ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సక్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### భవన నిర్మాణ సంఘం రాష్ట్ర కమిటీకి ఎన్నికైన నర్రగిరి




శంషాబాద్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 23) : భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీకి ఎన్నికైన శంషాబాద్ సీపీఐ కార్యదర్శి నర్రగిరి, అన్నెపు ప్రభులను పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు.

శంషాబాద్ లో రెండు రోజులుగా జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభల లో శంషాబాద్ కు చెందిన నర్రాగిరి అన్నపు ప్రభులను రాష్ట్ర కమిటీ సభ్యులుగా మహాసభ ఏకగ్రీవంగా ఎన్నిక చేసిందని ఆసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి ఆహ్వాన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి పర్వతాలు విలేకరుల సమావేశంలో తెలిపారు. వారిరువురిని రాష్ట్ర నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నర్రగిరి మాట్లాడుతూ... సీపీఐ సీఐటీయూ అగ్ర నాయకత్వం నాపై నమ్మకంతో నాకు ఇచ్చిన ఈ బాధ్యతను శాయశక్తుల సద్వినియోగం చేస్తానని ఆయన అన్నారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని ఆయన చెప్పారు.

### సుద్ద అక్రమ తవ్వకాలు చేసిన విలేకరిపై కేసు నమోదు

పెద్దేముల్ , మేజర్‌న్యూస్(ఎప్రిల్ 23 ): సుద్ద అక్రమ తవ్వకాలు చేసిన పెద్దేముల్ (ఈనాడు) విలేకరిపై పోలీస్ కేసు నమోదైన సంఘటన బుదవారం పెద్దేముల్ పోలీస్ స్టేషన్ పరిదిలో చోటుచేసుకుంది. ఇన్‌చార్జ్ హెడ్ కానిస్టేబుల్ రమేష్ తెలపిన వివరాలు ఇలా ఉన్నాయి. పెద్దేముల్ మండల తింసాన్‌పల్లి గ్రామ శివారులో గోపాల్‌పూర్ గ్రామానికి చెందిన బోల్లం బిచ్చిరెడ్డి, రుద్రారం గ్రామానికి చెందిన మాజీ డీసీసీబీ చైర్మన్ లక్ష్మారెడ్డి సర్వే నెంబర్ 14లో ఎకరా 20 గుంటల పట్టా భూమి ఉంది. అట్టి భూమిలో పెద్దేముల్ మండలానికి చెందిన ఈనాడు విలేకరి చాకలి క్రిష్ణతో పాటు అతని అనుచరులు అక్రమంగా సుద్ద తవ్వకాలు చేసి, ఈ నెల 19న రాత్రి అట్టి అక్రమ సుద్దను టిప్పర్‌ల ద్వార సుద్ద పరిశ్రలకు తరలిసుండగా భూమి యజమానులు అదే రాత్రి పెద్దేముల్ పోలీసులతో పాటు, తాండూరు మైన్స్ అధికారులకు ఫోన్ ద్వార సమాచారం అందచేశారు. అంతేగాకుండా ఈ నెల 21న బోల్లం బిచ్చిరెడ్డి పెద్దేముల్ పోలీస్ స్టేషన్‌లో లిఖిత పూర్వకంగా పిర్యాదు చేశాడు. దీంతో మంగళవారం పెద్దేముల్ మండల ఇన్‌చార్జ్ ఎస్‌ఐ గిరి అక్రమ సుద్ద తవ్వకాలు జరిగిన తింసాన్‌పల్లి గ్రామంకు వెళ్లి అక్రమ సుద్ద తవ్వకాలను పరిశీలించాడు. సుమారు 2000 టన్నుల సుద్ద ఉంటుందని పోలీస్ విచారణలో గుర్తించారు. ఇరువురి వాదనలు తరువాత వారి వద్ద ఉన్న భూమి కాగిదాలను చూయించాలని ఎస్‌ఐ గిరి వారికి ఆదేశించాడు. అక్రమ సుద్ద తవ్వకాలల్లో ఈనాడు విలేకరి చాకలి క్రిష్ణతో పాటు అతని అనుచరులపై క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు ఇన్‌చార్జ్ హెడ్ కానిస్టేబుల్ రమేష్ బుదవారం సాయంత్రం తెలియచేశారు.

## శంషాబాద్ రాజ్‌మహల్‌లో మెగా జాబ్ మేళా

### అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి - సామాజికవేత్త కందకట్ల సిద్దు రెడ్డి






శంషాబాద్ మేజర్ న్యూస్ (ఏప్రిల్ 23) : శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని రాజ్ మహల్ ఫంక్షన్ హాల్ వేదికగా బుధవారం కందకట్ల సిద్ధి రెడ్డి ఆద్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కందకట్ల సిద్దు రెడ్డి మాట్లాడుతూ... యువకులు ప్రతి ఒక్కరు ఖాళీ ఉండకుండా జాబు చేసుకోవడం ఎంతో మంచిదని, సమయాన్ని వృధా చేసుకోకుండా జాబులో చేరి ఉపాధి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో 100 పైగా కంపెనీలకు సంబంధించిన వివిధ రకాల జాబులు ఇంటర్వ్యూల ద్వారా జాబ్ మేళా నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 4000 నుంచి 5000 వరకు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు అన్నారు. సామాజిక సేవ చేయడం నాకు ఎంతో ఇష్టమని కనుక నేను నా సొంత నిధులతో వివిధ రకాల కంపెనీలతో మాట్లాడి యువతకు ప్రోత్సహించడం నా యొక్క గమ్యమని అన్నారు. రాబోయే రోజులలో సామాజిక సేవ కోసం ముందడుగులో ఉంటానని సూచించారు. శంషాబాద్ కు చెందిన నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సిద్దు రెడ్డి పిలుపునిచ్చారు.

## బౌద్ధనగర్ సర్కిల్ 29 లో అక్రమ నిర్మాణాలను కూల్చివేసిన టౌన్ ప్లానింగ్ అధికారులు

సీతాఫలమండి, మేజర్ న్యూస్: బౌద్ధనగర్ డివిజన్ సర్కిల్ 29 పరిధిలో ప్రభుత్వ పరిమితులను పక్కన పెట్టి ఇష్టానుసారంగా నిర్మిస్తున్న నిర్మాణాలపై ఫిర్యాదులు రావడంతో బుధవారం రోజున జీహెచ్ఎంసి ఉన్నత అధికారుల ఆదేశాల అనుసారం అక్రమ నిర్మాణాలను స్థానిక పోలీస్ ల సహకారంతో మరియు ఎస్.టి.ఎఫ్. టీమ్ తో కలిసి అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ ఉన్నతాధికారులు సెక్షన్ ఆఫీసర్, చైన్ మెన్‌లు పాల్గొన్నారు.

### జననేత కె ఎల్ ఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సామిడి



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 23): మహేశ్వరనియోజకవర్గం కాంగ్రెసు పార్టీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కిచన్నగారి లక్ష్మీరెడ్డి జన్మదిన సందర్భంగా మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ చౌరస్తా లో టీపీసీసీ తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు ఘన నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పలువురికి పంచిపెట్టారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కో ఆప్షన్ సభ్యులు రవి నాయక్, గట్టు వీరన్న, సోమా భూపాల్ రెడ్డి, నక్క బాలకృష్ణ, పన్నాల సురేష్, పద్మ రెడ్డి, రేణుక,స్వామి నాయక్, యాదిరెడ్డి, చారి, వినోద్, అశోక్,,ప్రభు, భవన కోర్మిక సంఘమ్ నాయకులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో అఘోరికి వైద్యపరీక్షలు

– చేవెళ్ల కోర్టులో హాజరుపర్చిన పోలీసులు –అఘోరికి 14రోజుల రిమాండ్



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 23) : శంకర్‌పల్లి మండల పరిధిలోని మోకిల పోలీస్‌స్టేషన్‌లో అఘోరి మాత అలియాస్ శ్రీనివాస్‌పై చీటింగ్ కేసు నమోదు కావడంతో పోలీసులు అరెస్టు చేశారు. నార్సింగ్ పోలీస్ స్టేషన్ నుంచి భారీ బందోబస్తు మధ్య వైద్య పరీక్షల నిమిత్త చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు వైద్యపరీక్షలు చేసి ఆరోగ్యంగా ఉందని నిర్ధారించడంతో చేవెళ్ల మున్సిఫ్ కోర్టుకు తీసుకెళ్లారు. చేవెళ్ల మున్సిఫ్ కోర్టు జడ్జీ అఘోరికి 14రోజుల రిమాండ్ విధించడంతో భారీ పోలీస్ బందోబస్తు మధ్య సంగారెడ్డి జైలుకు తరలించారు.

### బిఆర్ఎస్ రజతోత్సవ సభకు ప్రజలు, పార్టీ శ్రేణులంతా తరలిరావాలి

– కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి




కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 23): తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనకై అన్నివర్గాలను ఏకం చేసి ముందుండి ఉధ్యమించిన అప్పటి తెలంగాణ రాష్ట్రసమితి, ప్రస్తుత భారత రాష్ట్రసమితి ఆవిర్భావించి 25యేండ్లు పూర్తయిన సందర్భంగా ఈనెల 27న వరంగల్ ఎల్కతుర్తిలో బిఆర్ఎస్ రజతోత్సవ సభను నిర్వహించనున్నట్లు కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి తెలిపారు. ఈ సభకు కడ్తాల్ మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు, పార్టీ శ్రేణులు, బిఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులంతా తరలిరావాలని ఆయన కోరారు. బిఆర్ఎస్ రజతోత్సవాన్ని పురస్కరించుకొని మండల వ్యాప్తంగా మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ మార్గదర్శకాల మేరకు గ్రామ గ్రామాన విస్తృత ప్రచారం చేపట్టినట్లు తెలిపారు. అదేవిధంగా మండలంలోని అవసరమైన ప్రదేశాలలో గోడరాతలు రాయిస్తున్నట్లు లక్ష్మీ నర్సింహ్మ రెడ్డి తెలిపారు. బిఆర్ఎస్ రజతోత్సవానికి ప్రజలు, పార్టీ శ్రేణులు, బిఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులంతా తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

### పాహల్గాంలో మృతిచెందిన వారికి ప్రాగడ నివాళులు అర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు

జిల్లేడు–. చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( ఏప్రిల్:24): మండల కేంద్రము లో నీ పార్టీ కార్యాలయంలో బుదవారం నాడు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిన్న మంగళవారం నాడు జరి పిన ఉగ్రవాద దాడుల ను తీవ్రంగా మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కండ్డించరని రాజు తెలిపారు. ఇదేవిధంగా భారత్ బిన్నత్వం లో ఏకత్వం అనే సిద్ధాంతమును అనుసరిం స్తుందని, ప్రపంచములోనే ఓకే ఒక దేశం అంటే భారత దేశం అని ఆయన అన్నారు. ఇప్పటికీ భారతదేశము సహనం పటిస్తుందని, ఈ లాగే విర్రవిగి తే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.